ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

బుధవారం 17, మే 2023 16 పేజీలు




# నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గవర్నర్ పర్యటన

## పకడ్బంధీ ఏర్పాట్లు చేసిన అధికారులు

ఖమ్మం, ప్రభాతవార్త

రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్ జిల్లా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. మంగళవారం ఐడీఓసీలోని కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులతో గవర్నర్ పర్యటనపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బుధవారం మధ్యాహ్నం

2వ పేజీలో...



2లో..

జూన్ 04న జరిగే ప్రజాగర్జన సభను..

# విజయవంతం చేయండి

కొత్తగూడెంలో లక్షమందితో కమ్యూనిస్టు పార్టీ ప్రజాగర్జన సభ

-హిమాచల్‌ప్రదేశ్ నుండి బీజేపీ పతనం మొదలు
-కర్ణాటకలో మతం వేరు.. విశ్వాసం వేరని నిరూపించిన ప్రజలు
-వ్యక్తి స్వేచ్ఛ లేని చోట అధికారం నిలబడదు..
-బీజేపీని గద్దె దించడమే ప్రధాన ఎజెండాగా ప్రాంతీయతను బట్టి పొత్తులు పెట్టుకుంటాం
-ఎర్రజెండా పార్టీల ఉద్యమాల ఫలితమే అనేక చట్టాల రూపకల్పన
-బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపక్షాలను పంజరంలో బంధించడం తప్పు
-భద్రాచలం సమస్యలపై ముందుండి పోరాడేది.. కమ్యూనిస్టు పార్టీ : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

# సదా మీ సేవలో..



8లో..

జీఎస్ఆర్ ట్రస్టుతో సేవా కార్యక్రమాల్లో గడల
సేవా కార్యక్రమాలే ఆయుధంగా జనం హృదయాల్లో
జాబ్‌మేళాలతో నిరుద్యోగులకు ఉపాధి
జీఎస్ఆర్ ట్రస్టు ద్వారా కార్పోరేట్ స్థాయి ఉచిత వైద్యం
సేవకుడిలా ఉంటా... ఆదరించండి






# అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి








గిరిజనుల సమస్యలను క్షేత్ర స్థాయిలో అధికారులు అర్థం చేసుకోవాలి

ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులపై సత్వర చర్యలు తీసుకోవాలి

ఉన్నతాధికారుల సమీక్ష సమావేశంలో జాతీయ ఎస్టీ,ఎస్సీ కమికషన్ సభ్యులు అనంతనాయక్

2లో:

ఖమ్మం, మే 16, ప్రభాతవార్త:

అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడం ద్వారా గిరిజనుల అడవికి హక్కుదార్లనే అవగాహన కల్పించాలని జాతీయ ఎస్టీ,ఎస్సీ




# జూన్ 04న జరిగే ప్రజాగర్జన సభను విజయవంతం చేయండి

భద్రాచలం, ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యాప్తంగా దిగ్విజయంగా నిర్వహించిన ప్రజా పోరు యాత్ర స్ఫూర్తితో జూన్ 4వ తేదీన జిల్లా కేంద్రం కొత్తగూడెంలో లక్ష మందితో నిర్వహించతలపెట్టిన ప్రజా గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నియోజకవర్గ సమావేశం నిర్వహించడానికి భద్రాచలం వచ్చిన సందర్భంగా స్థానిక సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా సహాయ కార్యదర్శి రావులపల్లి రాంప్రసాద్‌తో కలిసి రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వంపై సంచలనాత్మకమైన విమర్శలు చేశారు. బిజేపీ పతనం హిమాచల్‌ప్రదేశ్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల నుండి ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఆరోపించారు. సుమారు 100 సంవత్సరాల క్రితం ప్రారంభమైన బిజేపీ పార్టీ మూడు వేల సంవత్సరాల చరిత్ర కలిగిన హిందూ మతాన్ని స్వార్థం కొరకు వాడుకుని మత విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తుందని " మతం వేరు .. విశ్వాసం వేరని " అన్నారు. ప్రతి రాజకీయ పార్టీలో విభిన్న రకాల మతస్తులు ఉన్నారని, వేదికపై ఉన్నవారందరూ హిందూ మతంకు చెందిన వారేనని అయినా ప్రజల విశ్వాసం పొందడానికి పనిచేస్తున్నామే తప్పా .. ఎక్కడ మతం రంగు పులుముకోవడం లేదని అన్నారు. కానీ బిజేపీ మాత్రం ప్రజల మధ్య మత విద్వేషాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందుతూ వచ్చిందని ప్రజలు చాలా తెలివైన వారని, ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెప్పారని అనడానికి కర్ణాటక తీర్పే నిదర్శనమని అన్నారు. దేశంలో ఉన్న 29 రాష్ట్రాలలో 8 రాష్ట్రాలకే పరిమితమైన బిజేపీని ఎట్టి పరిస్థితుల్లో తెలుగు రాష్ట్రాలలో గెలవనివ్వబోమని, అందుకు అవసరమైతే బీఆర్‌ఎస్ లేదా ఇతర పార్టీలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఇటీవల బీఆర్‌ఎస్‌కు కమ్యూనిస్టులు కొమ్ముకాస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయని, అది ఎంత మాత్రం నిజం కాదని, కమ్యూనిస్టు పార్టీలెప్పుడూ ప్రజల పక్షాన పోరాడుతూ సమస్యను సమస్యగానే ప్రశ్నిస్తూ వచ్చామని అన్నారు.




రాజకీయ పొత్తులు వేరు .. ప్రజా పోరాటాలు వేరని తప్పును తప్పుగానే ప్రశ్నిస్తామని కమ్యూనిస్టుల ప్రజా పోరాటాలు వలనే ప్రజలకు రక్షణ కవచాలుగా నిలిచే అనేక చట్టాలను ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయని అన్నారు.

**-దేశంలో మతోన్మాద బిజేపీని గద్దె దించడంలో లౌకిక శక్తులన్ని ఒకతాటిపైకి రావాలి**

ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరమైన బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రంలో గద్దె దించడానికి లౌకిక శక్తులన్ని ఏక తాటిపైకి రావాలని, ఆ దిశగా కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని కూనంనేని అన్నారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల మినహా తమిళనాడు, కేరళ వంటి అనేక రాష్ట్రాలు కాంగ్రెస్‌తో కలిసి బిజేపీని ఎదుర్కోవడానికి ఒక తాటిపైకి వచ్చాయని, తెలంగాణలో కూడా రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలతో పోటీ ఎదుర్కొన్న కేంద్రంలో బిజేపిని ఎదుర్కోవడానికి బీఆర్‌ఎస్ పార్టీ బలమైన రాజకీయ శక్తితో కలిసి పోరాటం చేయాలని అన్నారు. బీఆర్‌ఎస్ ఆశయాలు మంచివే అయినా దేశవ్యాప్తంగా తన బలాన్ని తెలుసుకుని బీజేపీ కట్టడి చేయడం కోసం ఇతర పార్టీలతో కలిసి వెళ్ళాలని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ మతోన్మాద బిజేపీని గద్దె దించడానికి సందర్భాన్ని సారం వివిధ రాష్ట్రాలు, వివిధ పార్టీలతో కలిసి పనిచేస్తుందని అన్నారు.

**-బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపక్షాలను పంజరంలో బంధించడం తప్పు**

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అనేక మంచి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను నిర్వహించడం జరుగుతుందని అయినంతమాత్రాన ప్రశ్నించేవారి గొంతు నొక్కాలనుకోవడం మంచి పద్ధతి కాదని అన్నారు. ప్రజలు వ్యక్తి స్వేచ్ఛను కోరుకుంటున్నారు. ఆ దిశగా ప్రభుత్వం పనిచేయాలే తప్పా ప్రజల గొంతు నొక్కే ప్రయత్నం చేయరాదని అన్నారు. ఇటీవల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నియామకాలు చేపట్టి వారి హక్కుల గురించి మాట్లాడితే యస్మా ప్రయోగిస్తామని భయపెట్టడం తగదని, ప్రశ్నించే గొంతును తొక్కేయాలనుకోవడం మూర్ఖత్వం అవుతుందని అన్నారు. కమ్యూనిస్టులు అధికారంలో లేనప్పటికి ప్రభుత్వాలను కదిలించే శక్తి ఉందని అన్నారు. సుదీర్ఘకాలంగా ప్రజలలో పాదయాత్రలు, ర్యాలీలు వంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై అనునిత్య ప్రజలను చైతన్యవంతులను చేయడం ద్వారా కర్ణాటకలో బిజేపీకి బుద్ధి చెప్పామని, ఇదే విధానం ద్వారా రాబోయే ఎన్నికల్లో ఇదే వ్యతిరేక పార్టీలకు కమ్యూనిస్టుల సత్తా ఎంటో చూపిస్తామని తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షాలను పంజరంలో బంధించి రాజకీయాలు చేయడం వలనే నేడు రాష్ట్రంలో బీఆర్ఎస్ ఎదుగుదలకు అవకాశం కల్పించినట్లు అయ్యిందని అన్నారు.

**-భద్రాచలం సమస్యలపై ముందుండి పోరాడేది .... కమ్యూనిస్టు పార్టీ**

పాత్రికేయుల సమావేశంలో భద్రాద్రి సమస్యలపై పాత్రికేయులు లేవనెత్తిన ప్రశ్నలపై సమాధానం ఇస్తూ కూనంనేని ఈ విధంగా మాట్లాడారు. ఆది నుండి నేటి వరకు భద్రాచలంలోని విభజన సమయంలో జరిగిన నష్టంపై మాట్లాడుతూనే ఉన్నామని, ఇటీవల ఆంధ్రలో విలీనమైన 5 పంచాయతీలు విషయంలోను, భద్రాద్రిని మూడు పంచాయతీలుగా విడగొట్టి ఎన్నికలు జరపాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడుతూ అడ్డుకున్న విషయంలోను, మొదటి వరుసగా భారత కమ్యూనిస్టు పార్టీనే ఉందని, అందేవిధంగా భద్రాద్రి అభివృద్ధి కొరకు కేటాయిస్తానన్న రూ.1000 కోట్ల నిధులు రాబట్టడం విషయంలో, శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయ అభివృద్ధికి ఇస్తానన్న రూ.100 కోట్ల విషయంలోను అవకాశం దొరికినప్పుడెల్లా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే సమస్య పరిష్కార దిశగాను, నిధులు కేటాయింపు దిశగాను తమ వంతు ప్రయత్నం చేస్తూనే ఉన్నామని అన్నారు. భద్రాచల అభివృద్ధికి భారత కమ్యూనిస్టు పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వర్లు, సీపీఐ పట్టణ కార్యదర్శి అకోజు సునీల్ పాల్గొన్నారు.

## అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

అధికారులతో కేంద్ర, ప్రభుత్వాల ద్వారా గిరిజనులకు అందుతున్న సంక్షేమపథకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు అనంత్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు, పథకాలు, పాలసీల ద్వారా చేకూర్చిన హక్కులు గిరిజనులకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజనుల స్వభావాన్ని ఇతరులు సరిగ్గా అర్ధం చేసుకోలేరని, గిరిజనులు వారి సమస్యలను సరిగ్గా చెప్పుకోలేరని ఆయన తెలిపారు. సమస్యలు సరిగ్గా విచారించలేక గిరిజనులు పరిష్కారం పొందడం లేదన్నారు. వారి సమస్యలను క్షేత్ర స్థాయిలో అర్ధం చేసుకోని వారు ఏం కోరుకుంటున్నారో తెలుసుకొని వారికి న్యాయం చేయాలన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలులో లోపాలను కమిషన్ సమీక్షిస్తుందన్నారు. జిల్లాలో భూమి లేని ఎస్టీ వ్యవసాయ కూలీల వివరాలను సమర్పించాలన్నారు. జిల్లాలో నైపుణ్యం ఉండి, ఉపాధికై నమోదు చేసుకున్న ఎస్టీలు ఎంత మంది, ఎందరికి ఉపాధి కల్పించింది వివరాలు సమర్పించాలన్నారు. ఎస్టీఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నిర్దేశించిన లక్ష్యాలు, సాదించిన ప్రగతిని కమిషన్ సభ్యులు సమీక్షించారు. జిల్లాలో డబుల్ బెడ్ రూం ఇళ్లలో ఎస్టీలకు క్షేటాయించి ఇళ్లు ఎస్టీల అవాసాలల్లో రోడ్లు, డ్రైనేజీలు తదితర మౌలిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎన్ని కల దృవీకరణల దరఖాస్తులు వచ్చింది , ఎన్ని ధ్రవీకరణ జారీ చేసింది అడిగి తెలుసుకున్నారు. ఎస్టీ, ఎస్సీ అట్రాసిటీ కేసుల నమోదుపై అడిగి తెలుసుకున్నారు. గిరిజనుల స్థితి గతులు, వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణుఎస్. వారియర్ , ఐటిడిఏ పివో గౌతమ్ జిల్లాలో ఎస్టీలకు అమలవుతున్న పథకాలు, ఫాలసీలు వారి సంక్షేమానికి చేపడుతున్న చర్యలు గురించి పవర్ పాయింట్ ( పజంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో ప్రాథమిక ఉన్నత, కళాశాల స్థాయిలో 1,633 పాఠశాలలు ఉన్నట్లు,1 లక్షా 93 వేల 791 మంది విద్యార్థులు ఉండగా, 35,308 ఎస్టీ విద్యార్థులు ఉన్నట్లు తెలిపాంఈ పాఠశాలలో 11,850మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నట్లు ఉపాధ్యాయుల, విద్యార్థుల నిష్ప 1:16 ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు - మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలలో టాయిలెట్స్,విద్యుద్దీకరణ, తాగునీరు, ఫర్నీచర్ భవనాల మరమ్మతు , కొత్త భవనాల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో జిల్లా ప్రధాన ఆస్పత్రితో పాటు 26 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 6 సామాజిక ఆరోగ్య కేంద్రాలు, 4 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 246 ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. 2022-23 లో ఏజెన్సి నమోదులు 22,674 జరగగా, 3742 మంది ఎస్టీలు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలలో 9,882 ప్రసవాలు జరగగా, 1927 ఎస్టీలు ఉన్నట్లు వీరందరికీ కేసీఆర్ కిట్ పథకం లబ్ధి చేకూర్చినట్లు వారు తెలిపారు. రైతు బంధు పథకం కింద జిల్లాలో 49,056 మందికి రూ,. 10 వేల చొప్పున వారి వారి ఖాతాలలో నేరుగా జమ చేసినట్లు వారు అన్నారు. రైతు భీమా కింద 2020 నుండి 507 మంది ఎస్టీ రైతుల కుటుంబాలకు రూ. 25.35 కోట్లు అందజేశామన్నారు. జిల్లాలో 4,291ఎస్టీ స్వయం సహాయక సంఘాలలో 44,639 మంది సభ్యులు ఉన్నట్లు తెలిపారు వివిధ పథకాల కింద ఎస్టీలకు రూ.38,665.91 లక్షలు అందజేసినట్లు , ఇందులో కస్టమ్ హైరింగ్ సెంటర్, వడ్డీ లేని రుణాలు, రివాల్వింగ్ ఫండ్, సీడ్ ఫండ్, అసరా ఫెంచన్లు,ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో 974 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఎస్టీలకు అందజేనట్లు తెలిపారు. ఐటిడిఏ పరిధిలో 6 ఎస్టీ సంక్షేమ గురుకులాలు ఏర్పాటు చేయగా, ఇందులో 3,019 బాల, బాలికలు విద్యనభ్యసిస్తున్నట్లు తెలిపారు. గిరిజన గురుకులాల్లో చదివిన విద్యార్థులు ప్రతిష్టాత్మక జేఇఇ, ఐఐటి, ఎన్ఐటిల్లో సీట్లు సాధించారని తెలిపారు. ఎస్టీలకు ప్రత్యేకంగా 2క్రీడా పాఠశాలలు నిర్వహించబడుతున్నట్లు తెలిపారు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ,బ్యాంక్ పీవో, పోలీస్ ఎస్ఐ, గ్రూప్స్ తదితర పోటీ పరీక్షలకు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఐటిడిఏ ద్వారా ఎస్టీలకు వైద్య పరంగా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భద్రాచలం ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేసి గిరిజన సాంస్కృతి, జీవన శైలిని కాపాడుకునే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్టీ ఆవాసాల్లో ఆల్ వెదర్ రోడ్లు 54 మంజూరై పునలు ప్రగతిలో ఉన్నట్లు తెలిపారు. సిఎం గిరి వికాసం కింద రూ. 8.2కోట్లు మంజూరు కాగా, 7.3 కోట్లు ఖర్చు చేసిట్లు తెలిపార. గిరజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ స్నేహలత, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్స్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్,, ఎస్సీఎస్టీ డిడి ఆర్.కె దూబే, ప్రసన్న, గోవర్ధన్ ముండే, జిల్లా రెవెన్యూ అ ధికారిణి ఆర్. శిరీష, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, ఏసిపీలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గవర్నర్ పర్యటన

2.30 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం నుండి ఎస్‌ఎస్పీ అతిథి గృహానికి చేరుకుంటారని, అక్కడి నుండి 3గంటలకు కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చేరుకుని విద్యార్థులతో ఇంటరాక్ట్ అవుతారని అన్నారు. గవర్నర్ పర్యటనలో ఎలాంటి సమస్యలూ రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి బి మాలతి, ఏసీపీలు బస్వారెడ్డి, ప్రసన్న కుమార్, జిల్లా విద్యాధికారి సోమశేఖర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు దేశానికి ఆదర్శం

**ఎమ్మెల్యే రేగా కాంతారావు**

కరకగూడెం,ప్రభాతవార్తః



కరకగూడెం గ్రామానికి చెందిన గాందర్ల సతీష్ అనే యువకుడికి దళిత బంధు పథకం ద్వారా మంజూరైన హనుమాన్ డిజిటల్ స్టుడియోను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భగా మాట్లాడుతూ 75 ఏళ్ల చరిత్రకలిగిన మన భరతదేశంలో ఎక్కడా లేని దళబంధు పథకం తెలంగా రాష్ట్రలో అమలు అవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు.దళిత సమాజాన్ని ఆర్థికంగా ఎదిగేలా చేయాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారని అన్నారు,ఆయన వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం -సత్తుపల్లిలో విస్తృత ప్రచారం

సత్తుపల్లి,మే 16, ప్రభాతవార్త: సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా 44వ రోజు సత్తుపల్లి పట్టణంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారానికి మంగళవారం వెంకటేశ్వర టాకీస్ రోడ్‌లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్‌పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలుపుతూ రాహుల్ గాంధీ సందేశాన్ని మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను చార్జ్ షీట్‌ని ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా సంభాని చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం భూములు పంచకపోగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన భూములను లాక్కుంటుందని విమర్శించారు.

బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎన్ని కట్టించి ఇచ్చారో లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు పేద వాళ్ళ ఇల్లు కలిగి ఉండాలనే లక్ష్యంతో ఇందిరమ్మ పథకం కింద గృహాలు మంజూరు చేసి ఆదుకున్నామని అన్నారు. మిగులు బడ్జెట్‌తో అధికారంలో



వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం మనల్ని తాకట్టు పెట్టి అప్పు తెచ్చి రూ. 5 లక్షల కోట్లు మింగేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రోడ్లు లేవు, ప్రాజెక్టులు లేదు, పేదవారికి ఇళ్ళు , భూములు పంచింది లేదన్నారు. గడిని , గుళ్లోలింగాన్ని మింగే నైజం సీఎం కేసీఆర్ అవినీతి పాలన వల్ల తెలంగాణ రాష్ట్రం సాధించి తెచ్చుకున్నా ఏమీ సాధించుకోలేక పోతున్నామని అన్నారు. యువత భవిష్యత్ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు.

***సంభాని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో పలు కుటుంబాలు చేరిక :***

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనతో విసుగు చెంది కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు పూర్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందుతాయన్న నమ్మకంతో సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి, నీతి, నిజాయితీలకు మారుపేరైన మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ తోనే అభివృద్ధి సాధ్యమని పలు కుటుంబాలవారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొర్రపాటి సాల్మన్ రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ డిపిటి కన్వీనర్ కొండూరు కిరణ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శివ వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్ కాలం కృష్ణ, మైనార్టీ సెల్ అ ధ్యక్షులు ఎండి. మున్వర్, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు అలావత్ వెంకటేశ్వర్లు, రాయల కోటేశ్వరరావు, జొన్నలగడ్డ శ్రీను, మహిళా కాంగ్రెస్ కుమారి, మెచ్చా రామకృష్ణ, మారకం ప్రసాద్,, ఇరపా శ్రీను, గొర్ల రాంమ్మోహన్‌రెడ్డి, కనమత రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, వేల్పుల ప్రసాద్, గోగులమూడి శ్రీనివాసరావు, ఎస్‌కె. బాషా, షరీఫ్, సిరజ్, ముబారక్, ఫరూక్, హుస్సేన్, ముకరం హుస్సేన్; ఎస్‌కె. కరీం,, సాయి, మురళీ, రవి, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## కుర్నవల్లిలో కంటి వెలుగు ప్రారంభం



తల్లాడ, మే 16, ప్రభాతవార్త: మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని జెట్పీటిసి దిరిశాల ప్రమీల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శం అన్నారు. ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకుని కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అయిలూరి లక్ష్మీ, ఉప సర్పంచ్ పోతురాజు వెంకటయ్య, ఎంపిటిసి అన్నెం కళావతి, సొసైటి చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి, జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు, కంటి వెలుగు డాక్టర్ విజయ చందర్, గ్రామ పెద్దలు అయిలూరి లక్ష్మారెడ్డి, అయిలూరి శివారెడ్డి, శేషారెడ్డి, కట్టా దర్గయ్య, దూళ్ళ జనార్ధన్, శీలం సత్యనారాయణ, అయిలూరి చలపతిరెడ్డి, వార్డు మెంబర్ వేన్నపూస లక్ష్మీ, ఎఎన్ ఎంలుసునీత,శ్రావణసంధ్య,ఆశాలు,పంచాయితీ సిబ్బంది, పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి



తల్లాడ, మే 16, ప్రభాతవార్త: డెంగ్యూ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ అన్నారు. మంగళవారం జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డెంగ్యూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రత్న మనోహర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూను అరికట్టాలంటే దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈఓ. మోహన్, పిహెచ్‌సి సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్య, రాజేశ్వరి, వసంతకుమారి, రాజేశ్వరి, త్రివేణి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



దమ్మపేట, మే 16 ప్రభాతవార్త: దమ్మపేట సమీపంలో మల్లారం రోడ్‌లో ట్రాక్టర్ తగిలి యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ములకలపల్లి మండలం సీతయ్యగూడెం పంచాయతీ కొమ్ముగూడెం గ్రామానికి చెందిన మడివి రవి ద్విచక్రవాహనంపై దమ్మపేట నుండి అప్పారావుపేట వైపుకు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న పామాయిల్ ట్రాక్టర్ అదుపు తప్పి ఢీ కొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మరణించాడు.

## అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :: దుమ్ముగూడెం గ్రామానికి చెందిన మురికిపూడి వీర్రాజు అనే వ్యక్తికి చెందిన పూరిల్లు మంగళవారం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది. ఇంటి సమీపంలోని ఒక చెట్టుకు అంటిన నిప్పురవ్వలు పూరి గుడిసెపై పడగా మంటలు చెలరేగి ఇల్లు దగ్ధమైంది. చుట్టుపక్కల ప్రజలు మంటలను అదుపులోకి తీసుకురావడానికి శతవిధాల ప్రయత్నించిన మధ్యాహ్న సమయం అవ్వడంతో వారి ప్రయత్నం ఫలించలేదు. అగ్నిప్రమాద సంఘటన విషయమై భద్రాచలం అగ్నిమాపక కేంద్రానికి స్థానికులు సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపక శకటం వచ్చి మంటలను అదుపు చేసింది. దీంతో చుట్టుపక్కల ప్రాంతాలకు మంటలు వ్యాప్తి చెందకుండా అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు రూ. 2లక్షల ఆస్తినష్టం సంభవించింది.

## ఎస్‌డీఎఫ్ నిధులను 3వ వార్డుకే కేటాయించాలి

హాలియా, ప్రభాతవార్త. మే 16: ఎస్‌డీఎఫ్ నిధులతో హాలియా మున్సిపాలిటీ 3వ వార్డులో నిర్మించే సీసీ రోడ్డు, సీసీ డ్రైవ్‌లను నిర్మించాలని వార్డు కౌన్సిలర్ అన్నెపాక శ్రీనివాస్ మున్సిపాలిటీ కమీషనర్ వీరారెడ్డికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. సాగర్ ఉప ఎన్నికల్లో భాగంగా హాలియా మున్సిపాలిటీలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలో భాగంగా 3వ వార్డులో ఎస్‌డీఎఫ్ నిధులు నుంచి 1008 మీటర్ల సీసీ రోడ్డు, 390 మీటర్ల సీసీ డ్రైవ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భగత్ కేటాయించారని కానీ ప్రస్తుతం దానికి విరుద్ధంగా దళిత వార్డు అయిన 3వ వార్డుకు కాకుండా వేరే వార్డుకు కేటాయించడానికి ప్రయత్నిస్తున్నారని వినతి పత్రంలో తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## ట్రాక్టర్ పల్టీకొట్టి యువరైతు మృతి



టేకులపల్లి, ప్రభాతవార్త: మండలంలోని వెంకట్యాతండా గ్రామ సమీపంలో ట్రాక్టర్ పల్టీ కొట్టి యువరైతు మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. బాధితుల కథనం ప్రకారం వెంకట్యాతండాకు చెందిన బోడ శ్రీరాం (26) సంవత్సరాలు తన చేను సొంత ట్రాక్టర్‌తో దున్నుతుండగా పక్కనున్న లోయలోకి ట్రాక్టర్ అదుపు తప్పి పల్టీ కొట్టడంతో ట్రాక్టర్ కిందపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు రోదిస్తూ కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య బేబి గర్భిణీతో ఉన్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

## బావిలో గుర్తు తెలియని శవం గుర్తింపు



టేకులపల్లి, ప్రభాతవార్త : టేకులపల్లి మండలం తావుర్యాతండా పంచాయతీ స్టేషన్ తడికలపూడిలోని పాత బావిలో ఒక గుర్తు తెలియని శవాన్ని గ్రామస్తులు గుర్తించారు. ఈ సమాచారాన్ని టేకులపల్లి పోలీసులకు తెలిపారు. శవం ఉన్న విషయం తెలిసే సరికి రాత్రి కావడంతో ఎవరనేది గుర్తించడంతో పాటు, తీసేందుకు సాహసించలేదు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రైతులు పాడి పరిశ్రమ అభివృద్ధిలో తమ వంతు కృషిచేయాలి



తల్లాడ, మే 16, ప్రభాతవార్త: రైతులు పాడి పరిశ్రమ అభివృద్ధిలో తమ వంతు కృషిచేయాలని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని టి. కుర్నవల్లి, కుర్నవల్లి సొసైటిని ఆయన సందర్శించి, సంఘ అధ్యక్షురాలు, పాలకవర్గ సభ్యుల, పాడిరైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులకి రూ. 78 నుండి రూ. 80 వరకు రేటు పెంచడం జరిగిందని, రైతులకు ఇప్పు 15 శాతం బోనస్, కళ్యాణమస్తు, క్షీరబంధు, ప్రతిభ తదితర సంక్షేమ పథకాలు ఉపయోగించుకోవాలని కోరారు. రైతులు సకాలంలో పాడి పశువులకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు. నత్తల టాబ్లెట్ సకాలంలో గేదెలకు పెట్టడం వలన గేదె ఆరోగ్యానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గొడుగులు వితరణ

వైరా, మే16,ప్రభాతవార్త:



లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా వారి ఆధ్వర్యంలో మంగళవారం పాత బస్టాండ్ సెంటర్‌లో 4 చక్రాల బండిపై పూలు అమ్ముకొని జీవిస్తున్న వ్యక్తి జల్లెల నర్సింహారావుకి ఎండకి, వర్షానికి ఉపయోగపడుతుందని వారు కోరగా గొడుగు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, అబ్బూరి రమేష్, ఎల్ఐసి ఏజెంట్ శీలం పిచ్చిరెడ్డి, రిటైర్నడ ఎఎస్ఐ చింతలపూడి వెంకటేశ్వరరావు, కొల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## ఆర్టీసీ డిపో మేనేజర్ ఆధ్వర్యంలో సంబురాలు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం ఆర్టీసీ డిపోకి మంగళవారం రూ.25లక్షల పైచిలుకు ఆదాయం రావడంతో డిపో మేనేజర్ రామారావు సిబ్బందికి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ.. అత్యధికంగా రూ.25లక్షల ఆదాయం రావడమే గాక ఇప్పటివరకు లాభాలలో రాష్ట్రంలోనే 12వ స్థానంగా ఉన్నదని, సిబ్బంది మరింత కష్టపడి డిపోని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సిబ్బందిని పిలుపునిచ్చారు.

## ప్రజాపోరు యాత్ర స్ఫూర్తితో బహిరంగ సభను జయప్రదం చేద్దాం

**-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**

భద్రాచలంఅర్బన్, ప్రభాత వార్త :

తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ప్రజాపోరు యాత్ర స్ఫూర్తితో జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో జూన్ 4న జరిగే ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం ఏయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. మంగళవారం భద్రాచలంలో జరిగిన నియోజకవర్గ స్థాయి శాఖ కార్యదర్శులు, మండలాల కార్యవర్గ సభ్యులు, ప్రజాసంఘాల బాధ్యుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం, పాలకుల ఎన్నికల హామీల అమలు, దేశ సమగ్రత, సమైఖ్యతకు రాష్ట్ర వ్యాప్తితంగా రెండు నెలల పాటు ప్రజాపోరు యాత్ర విజయవంతంగా కొనసాగిందని ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందని తెలిపారు. భద్రాద్రి జిల్లాలో 36 బహిరంగ సభలు నిర్వహించి 1.70లక్షల మందికి పోరుయాత్ర లక్షాన్ని చేరవేసి పాలకుల వైఫల్యాన్ని ఎండగట్టగలిగిన జిల్లా పార్టీ నాయకత్వంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్, కల్లూరి వెంకటేశ్వరరావు, అకోజు సునీల్‌కుమార్, తాతాజీ, పోతయ్య, రామిరెడ్డి, బల్లా సాయికుమార్, పర్షిక బాలకృష్ణ, కోడే రమేష్, నల్లబోయిన రవీందర్, మువ్వా రామలక్ష్మి, అమ్మోజీ, చిట్టెమ్మ, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# పోడు పట్టాల పంపిణీ విషయంలో ప్రభుత్వ తాత్సారం తగదు

**-ముఖ్యమంత్రి ప్రకటించిన పంట నష్టపరిహారాన్ని వెంటనే పంపిణీ చేయాలి**

**-సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

భద్రాచలం ప్రభాతవార్త:

గిరిజనులు, పేదల సాగులో ఉన్న పోడు భూముల పట్టాలు పంపిణీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. వెంటనే పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. భద్రాచలం నియోజకవర్గ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం రెడ్డి సత్రంలో పార్టీ నియోజకవర్గ కో కన్వీనర్ కారం పుల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి తమ్మినేని వీరభద్రం ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల ఎకరాలకు పైచిలుకు భూమిలో ఆదివాసీలు, పేదలు సాగు చేస్తున్నారని ప్రభుత్వం మాత్రం మూడు లక్షల ఎకరాలకు పరిమితం చేయడం సాగుదారులకు అన్యాయం చేయటమే అవుతుందని పేర్కొన్నారు. అటవీ హక్కుల చట్టం నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని తమ్మినేని విమర్శించారు. చట్ట ప్రకారం సాగులో ఉన్న ప్రతి రైతుకు హక్కు పత్రాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సాటిలైట్ సర్వే పేరుతో ఆదివాసులు అన్యాయం చేయాలని ప్రభుత్వం చూస్తే ప్రతిఘటన చప్పదని తమ్మినేని పేర్కొన్నారు. ఓడు పట్టాల పంపిణీలో ప్రతి ఎకరం భూమికి హక్కు పత్రం ఇవ్వాలని, లేనియెడల పోడు పట్టాల కోసం రాష్ట్రవ్యాప్త ఉద్యమం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేలు పరిహారం అని ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ రెండు నెలలు దాటిన రూ.1కూడా పంట నష్టపరిహారం చెల్లించలేదని తమ్మినేని పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం పంట నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలని తమ్మినేని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు



చేయడంలో ప్రభుత్వం వేగవంతమైన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగుతుందని పేర్కొన్నారు. రైతుల ఇబ్బందులను పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచి తడిసిన ధాన్యం మొత్తాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. భద్రాచలం కరకట్ట నిర్మాణానికి, రామాలయం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నిధులు సత్వరమే విడుదల చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. వరదల సందర్భంలో భద్రాచలంలో పర్యటించిన ముఖ్యమంత్రి ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నేటికి అమలు కాలేదని తమ్మినేని ప్రభుత్వానికి గుర్తు చేశారు. పోలవరం ముంపు సమస్యపైన రాష్ట్ర ప్రభుత్వం సరైన రీతిలో స్పందించడం లేదని సీపీఎం పేర్కొన్నది. వరద ముంపు ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన దీర్ఘకాలిక రక్షణ ర్యలు చేపట్టడానికి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని, అందుకు అవసరమైన నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భద్రాచలం కోసం కేటాయించాలని సిపిఎం డిమాండ్ చేసింది. కర్ణాటక ఎన్నికల ఫలితాలు కేంద్ర బిజెపి ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటివని సిపిఎం పేర్కొన్నది. మత విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో కూడా బీజేపీ బలపడటానికి కుయుక్తులు పన్నుతుందని తమ్మినేని విమర్శించారు. చైతన్యవంతమైన తెలంగాణ ప్రజలు బీజేపీ మత ఉన్మాదపూరితమైన చర్యలకు అడ్డకట్ట వేస్తారని తమ్మినేని పేర్కొన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలను క్షేత్రస్థాయి వరకు ప్రజలకు వివరిస్తామని ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని కలిగించడం ద్వారా బీజేపీని అడ్డుకుంటామని తమ్మినేని పేర్కొన్నారు. రాష్ట్రంలో వివిధ రంగాల కార్మికులు వారి వారి సమస్యల పరిష్కారం కోసం, వేతనాల పెంపుదల కోసం ఉద్యమాలు చేస్తున్నారని ఆ ఉద్యమాలను సిపిఎం పార్టీ సంపూర్ణంగా బలపరుస్తుందని తమ్మినేని పేర్కొన్నారు. ఐకేపీ వీవోఏలు 30 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని వారి వేతనాలు పెంచాలని తమ్మినేని డిమాండ్ చేశారు. వీఓఏలతో పాటు వివిధ రంగాల కార్మికుల సమస్యలను ఇప్పటికే అనేకసార్లు లేఖల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి, సంబంధిత శాఖల మంత్రుల దృష్టికి సిపిఎం తీసుకెళ్లిందని తమ్మినేని గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని సిపిఎం పేర్కొన్నది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ.. సిపిఎం నిర్వహించిన పోరాటాల ఫలితంగానే తునికాకు బోనస్ సాధించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. పోరాటాల ద్వారానే ప్రభుత్వం బోనస్ చెక్కులు పంపిణీ చేసిందని సుదర్శన్ పేర్కొన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం, భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి కోసం సిపిఎం పోరాటాలు నిర్వహిస్తుందని, రానున్న ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థిని గెలిపిండచం ద్వారా భద్రాచలం ప్రగతికి ప్రజలు అండగా నిలవాలని పోతునేని సుదర్శన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, సూడి కృష్ణారెడ్డి, పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఎజే రమేష్, ములుగు జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, పార్టీ జిల్లా నాయకులు కే.బ్రహ్మాచారి, ఎం.బి.నర్సా రెడ్డి, సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, ములుగు జిల్లా నాయకులు బిరెడ్డి సాంబశివ, రత్నం రాజేందర్, భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, వెంకటాపురం మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, వాజేడు మండల కార్యదర్శి కే.రఘుపతి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక, ఎలమంచి వంశీ, సున్నం గంగ, మర్మం చంద్రయ్య, చర్ల మండల నాయకులు మచ్చా రామారావు, వెంకటాపురం మండల నాయకులు జి.వాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ డెంగ్యూ దినోత్సవం సందర్బంగా ర్యాలీ

**-డెంగ్యూ వ్యాధిపై ప్రజలకు అవగాహన**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

ప్రపంచ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది మంగళవారం ములకపాడు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డా.పుల్లారెడ్డి ప్రజలతో మాట్లాడుతూ .. డెంగ్యూ జ్వరాలు రావడానికి గల కారణాలు, వ్యాధి లక్షణాలు దాని వల్ల జరిగే పరిణామాలు,





దోమలు పెరగడానికి అనువైన నీటి నిల్వలను నిర్మూలించాలని, ఖాళీ డబ్బాల్లో, కొబ్బరి బొండాల్లో, కూలర్‌లలో, ఖాళీ కంటైనర్‌లలో ఎప్పటికప్పుడు నీరు నిల్వ లేకుండా శుభ్రం చేయాలని, తరుచూ దోమ తెరలను వినియోగించుకుని, తద్వారా దోమ కాటుల నుండి రక్షించుకోవబడతారని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ధర్మయ్య, గంగాధర్, నర్సింహారావు, లీలాకుమారి, అనిత, పలువురు ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

**-పర్ణశాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో:** మండల పరిధిలోని పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారి డా.రేణుకారెడ్డి ఆధ్వర్యంలో డెంగ్యూ దినోత్సవం సందర్భంగా చిన్నబండిరేవు గ్రామంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. డెంగ్యూ జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పీహెచ్ఎన్ రామలక్ష్మి, హెచ్.వీ.అనసూర్య, హెచ్.ఏ.నాగేశ్వరరావు, పలువురు ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

# రూ.5.06లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*మధిర,మే16(ప్రభాతవార్త*

మధిర మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో చేపట్టనున్న అభివృద్ధిపనులకు జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్ మంగళవారం మున్సిపల్‌చైర్‌పర్సన్ మొండితోకలత తో కలిసి భూమిపూజలు చేసారు. మున్సిపాలిటీలోని 18వార్డుతో పాటు మహిమాన్విత శ్రీమృత్యుంజయస్వామి ఆలయం ప్రాంతంలో డ్రైనేజీ కాలువ నిర్మాణంతో పాటు పలుపనులు చేపట్టనున్నారు. అనంతరం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అలాగే మండల పరిధిలోని పలుగ్రామాలకు చెందిన 14మంది లబ్దిదారులకు సిఎం రిలీఫ్‌ఫండ్ నుండి మంజూరైన రూ.5.06లక్షల చెక్కులను అందచేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీలోని అన్నివార్డుల్లో అభివృద్ధి పనులను చేపట్టేందుకు గాను ప్రత్యేకంగా రూ.30కోట్ల నిధులతో పనుల ప్రతిపాదనలు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే ఈప్రత్యేకనిధులతో పాటు ఇతర నిధులతో మధిర పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలతో పాటు పారిశుద్ధ్యంపై ప్రత్యేకంగా చర్యలు చేపట్టడం జరుగుతున్నదని, ప్రజలకు కూడా తమవంతు బాద్యతతో మున్సిపల్ యంత్రాంగానికి, సిబ్బందికి సహకరించాలని చైర్‌పర్సన్ మొండితోకలత కోరారు. వేర్వేరుగా జరిగిన ఈకార్యక్రమాలలో కమీషనర్ అంబటిరమాదేవి, ఎఇ వై.నరేష్‌రెడ్డి కౌన్సిలర్‌లు వైవిఅప్పారావు, పార్టీకి చెందిన ముఖ్యనాయకులు కనుమూరి వెంకటేశ్వరరావు, శీలంవెంకటరెడ్డి, సొసైటీచైర్మన్ బిక్కిప్రసాద్, బివిఆర్, కరివేదసుధాకర్, రంగిశెట్టికోటేశ్వరరావు, వినాయక ఆలయచైర్మన్‌శంకరాచారితో పాటు పలువురున్నారు.





# మండలంలో విస్తృతంగా పర్యటించిన కమల్‌రాజ్

*ఎర్రుపాలెం, ప్రభాతవార్త :*

ఎర్రుపాలెం మండలం సకినవీడు, మలుగుమాడు గ్రామాలలో మంగళవారం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు విస్తృతంగా పర్యటించారు. మొదటిగా సకినవీడు గ్రామంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సిఫారసుతో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు చొరవతో మంజూరైన రూ.2,58,000 విలువ చేసే 6 చెక్కులను నేరుగా లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం బొగ్గుల ధర్మారెడ్డి మనువడు అన్నప్రాసన్న వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం ఎంపీటీసీ రామకోటయ్య సతీమణి మోకాలు ఆపరేషన్ చేయించుకోగా వారిని పరామర్శించారు. ఈ క్యాక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, మదర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యకులు పంబి సాంబశివరావు, ఎంపీటీసీలు సద్గుర్తి కిషోర్, సంక్రాంతి కృష్ణారావు, సర్పంచులు చెన్నంరాజు, పురుషోత్తమరాజు, ఎర్రమల భాస్కర్‌రెడ్డి, మొగిలి అప్పారావు, వైస్ ఎంపీపీ షోరూం నేని రామ్‌కోటయ్య, ఎన్నో శ్రీనివాస్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యకులు పుల్లారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండలం మహిళా అధ్యక్షురాలు పులి శిరీష, దేవరకొండ రవి భాస్కర్, చిట్టిబాబు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకలు, కార్యకర్తలు హాజరయ్యారు.



# దేశానికే దిక్సూచి కేసీఆర్: ఎమ్మెల్యే రేగా

## తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగ పనిచేస్తున్న పాలకుడు

*కరకగూడెం,(ప్రభాతవార్త:*

“స్థానిక సంస్థలకు జవసత్వాలు పోశాడు కాబట్టే తెలంగాణ పల్లెలన్నీ నేడు పచ్చదనానికి పట్టుగొమ్మలయ్యాయి. స్వచ్ఛమైన రోడ్లు, పరిశుభ్రమైన గ్రామాలు దర్శనమిస్తున్నాయి. వివక్ష చూపిస్తున్న కేంద్రం నుంచే ప్రశంసలు పురస్కారాలు అందుకుంటున్నాయి. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇవ్వోద్ధని రైతుల కరెంటు వినియోగానికి మీటర్లు పెట్టాలని ఒత్తిడి తెచ్చిన వేళ అన్నదాతల క్షేమం కోసం కేంద్రాన్ని ఎదిరించిన ధీరుడు ముఖ్యమంత్రి కేసీఆర్”

కరకగూడెం మండలంలో కోటి 90 లక్షల రూపాయాల అంచనా వ్యయంతో నిర్మించనున్న 53 సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, రేగా కాంతారావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని వివిధ పంచాయతీలలో మంగళవారం రేగా కాంతారావు విత్తృతంగా పర్యటించి కొత్తగూడెం, బట్టుపల్లి, వట్టంవారిగుంపు, రఘునాధపాలెం, తుమ్మలగూడెం, తాటిగూడెం, పద్మాపురం, కరకగూడెం, చిరుమళ్ల, సమత్ భట్టుపల్లి, రేగుళ్ల, కన్నాయిగూడెం గ్రామాలలో సుమారు కోటి 90లక్షల రూపాయల అంచనావ్యయంతో నిర్మించనున్న 53 సీసీ రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప విజన్ ఉన్న నాయకుడని, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పుంతలు తొక్కుతోందని రాష్ట్రంలోని ప్రతి పల్లె అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అనేక కార్యక్రమాలకు ప్రత్యేక జీవోలు విడుదల చేస్తూ నిధులు విడుదల చేస్తున్నారన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక కేసీఆర్ నేతృత్వంలో అన్ని వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నారని అందుకే బీఆర్ఎస్ ఆవిర్భవించిందన్నారు. స్థానిక సంస్థలకు జవసత్వాలు పోశాడు. కాబట్టే తెలంగాణ పల్లెలన్నీ నేడు పచ్చదనానికి పట్టుగొమ్మలయ్యాయి. స్వచ్ఛమైన రోడ్లు, పరిశుభ్రమైన గ్రామాలు దర్శనమిస్తున్నాయి. వివక్ష చూపిస్తున్న కేంద్రం నుంచే ప్రశంసలు పురస్కారాలు అందుకుంటున్నాయని గుర్తు చేశారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్. ఇవ్వోద్ధని, రైతుల కరెంటు వినియోగానికి మీటర్లు పెట్టాలని ఒత్తిడి తెచ్చిన వేళ అన్నదాతల క్షేమం కోసం కేంద్రాన్ని ఎదిరించిన ధీరుడు, ఇక రైతును రాజు చేయడానికి రైతు బంధు ద్వారా సంవత్సరానికి ఎకరానికి 10 వేలు రూపాయల పెట్టుబడి సాయం ఇస్తూ ,రైతు చనిపోయినా కూడా 5 లక్షల రైతు బీమా 24గంటలు నాణ్యమైన విద్యుత్, కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేదింటి ఆడపడుచులకు పెళ్లి కానుకగా 1 లక్ష రూపాయలు ఇలా అనేక సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయి. ఈ విదంగా భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విదంగా అభివృద్ధి కార్యక్రమాలు ఒక తెలంగాణ రాష్ట్రంలోనే సీఎం కేసీఆర్ నాయకత్వంలో విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు.






## డెంగ్యూవ్యాధిపై అవగాహన

*మధిరటౌన్,మే16(ప్రభాతవార్త*

ప్రజల్లో డెంగ్యూవ్యాధిపై అవగాహన కల్పించేందుకు దెందుకూరు పిహెచ్‌సి వైద్యాధికారి పృధ్వి, సిబ్బంది మంగళవారం పలు ప్రాంతాలలో పర్యటించారు. జాతీయ డెంగ్యూవ్యాధి నివారణ దినోత్సవాన్ని పురష్కరించుకుని ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిడివో సిలార్‌సాహేబ్, ఎంపిపి లలిత హాజరయ్యారు. ఈకార్యక్రమంలో పల్లెదవాఖాన-1 వైద్యురాలు హేమలత, సిబ్బంది డెంగ్యూవ్యాధిపై కరపత్రాలను పంపిణీ చేసారు.

## సిఎం కప్ విజేతలకు బహుమతుల ప్రధానం



*మధిరటౌన్,మే16(ప్రభాతవార్త*

సిఎం కప్ పేరిట రెండురోజుల పాటు మండల కేంద్రంలోని టివిఎం ఉన్నతపాఠశాలలో నిర్వహించిన పోటీలలో విజేతలకు మంగళవారం అధికారులు, ప్రజాప్రతినిధులు బహుమతులను ప్రధానం చేసారు. కబడ్డీపోటీలలో మధిర ఫ్రెండ్స్‌యూత్ ప్రధమబహుమతి, మడుపల్లిటీం ద్వితీయబహుమతిని పొందాయి. వీరికి తహశీల్దార్ కృష్ణసాగరపురాజేష్, ఎంపిడివో సిలార్‌సాహేబ్, ఎంఇవో వై.ప్రభాకర్, ఎంపిపిలలిత, మధిరరూరల్ ఎస్ఐ కె.శ్రీధర్ తదితరులు బహుమతులను అందచేసారు.

## గర్భిణీలకు సీమంతాలు



*మధిరటౌన్,మే16(ప్రభాతవార్త*

మండల పరిధిలోని మాటూరుపేట గ్రామంలోని పలువురు గర్భిణీమహిళలకు అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన సీమంతాల కార్యక్రమానికి సర్పంచ్ రావూరిశివనాగకుమారి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారాన్ని తీసుకోవడంతో పాటు ప్రభుత్వం అందించే వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని, కాన్పు ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేయించుకోవాలని కోరారు.

## అగ్నిప్రమాద బాధితులకు సామగ్రి వితరణ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*

మండల పరిధిలోని పెద్ద కమలాపురం గ్రామంలో అగ్నిప్రమాదం సంబవించి సర్వం కోల్పోయిన కంగాల నాగరాజు, కంగాల వీరయ్య కుటుంబాలను మండలం బీఆర్ఎస్ పార్టీ బృందం మంగళవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు బియ్యం, వంట పాత్రలను మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, ఎంపీపీ రేసులక్ష్మి చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉండి ప్రభుత్వం ద్వారా వచ్చే ఆర్థిక సహాయాన్ని త్వరిత గతిన అందించేలా చర్యలు చేపడతామని బాధిత కుటుంబాలకు పక్కా ఇళ్ళు మంజూరయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని బాధిత కుటుంబాలను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కణితి రాముడు, ఎండీ జానిపాషా, మోతుకూరి శ్రీకాంత్, జిలకర గంగరాజు, పొడియం సుబ్బారావు, పూనెం సురేష్, కొత్త మల్లేశ్వరరావు, సోయం కృష్ణబాబు, గ్రామస్తులు, పాల్గొన్నారు.




# దోమల అంతం... మన పంతం...

## - చంద్రుగొండలో జాతీయ డెంగ్యూ దినోత్సవం



*చంద్రుగొండ, మే 16 - ప్రభాతవార్త:*

దోమల అంతం... మన పంతం అని.. దోమలు కుట్టకుండా... పుట్టకుండా ఫ్రైడే డ్రైడేగా పాటించాలని చంద్రుగొండ వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజ అన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. డెంగ్యూ జ్వరాలు రావడానికి గల కారణాలు వ్యాధి లక్షణాలు దాని వల్ల జరిగే పరిణామాలు దోమల పెరగడానికి అనవుఐన నీటి నిల్వలను నిర్మూలించడం, కాళీ కొబ్బరిబోండాల్లో, కూలర్లలో, ఇతర ఖాళీ ప్లాస్టిక్ డబ్బాలలో, ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ నీటి నిల్వ లేకుండా చూడాలని అన్నారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని, దోమకాటు నుంచి రక్షించుకొని ప్రజలు డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధుల నుంచి కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సు శంకరమ్మ, ఫార్మాసిస్టు లక్ష్మీ పాల్గొన్నారు.

## మాకు కేటాయించిన ఇళ్లను అప్పగించాలంటూ ఆందోళన

*జూలూరుపాడు, మే 16 - ప్రభాతవార్త:*



మండలంలోని పాపకొల్లు గ్రామంలో గత మూడు సంవత్సరాల క్రితం భీమ్లా తండాలో 50 డబుల్‌బెడ్‌రూం ఇళ్లను ప్రభుత్వం ఏర్పాటు చేయించాలని, ఇండ్ల నిర్మాణం పూర్తి అయిన తర్వాత అప్పటి తహసీల్దార్ ఆధ్వర్యంలో లబ్దిదారులకు కేటాయించారు. అయితే 15 మంది డ్రాలో ఎంపికైన వారిని కాకుండా ఇతరులు వచ్చి ఆ గృహాలను ఆక్రమించుకొని అందులో ఉంటున్నారని, ఇదెక్కడి న్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సేమస్యను పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు కేటాయించిన ఇళ్లనే మాకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. శాంతి, వీరమ్మ, సరోజిని, పావని, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

*కొత్తగూడెం, మే 16 - ప్రభాతవార్త:*



సింగరేని కార్పోరేట్ ఆధ్వర్యంలో జూన్ 2వ తేదీన జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జీఎం పర్సనల్ కే.బసవయ్య తెలిపారు. మంగళవారం హెడ్డాఫీస్‌లోని తన ఛాంబర్‌లో వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ, తెలంగాణ మార్చ్, అమరవీరుల స్థూపానికి నివాళులు ఉంటాయని, ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం రోడ్డెక్కిన గ్రామస్థులు, మహిళలు

*ములకలపల్లి, మే 16 ప్రభాతవార్త :*

మహిళలు, గ్రామస్థులు వేసవిలో తాగునీటి కోసం రోడ్డెక్కి నిరసన తెలిపిన సంఘటన మండల పరిధిలోని చౌటుగూడెం పంచాయతీ మొండివర్రెలో మంగళవారం చోటుచేసుకుంది. ములకలపల్లి-చౌటుగూడెం రహదారిపై మహిళలు ఖాళీబిందెలతో రాస్తారోకో చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. గత పదిరోజులుగా మోటారు కాలిపోయి మంచినీటి సౌకర్యం లేక వేసవిలో అల్లాడిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, సర్పంచ్, అధికారులకు సమాచారం ఇచ్చినా ఎవరూ పట్టించుకోవడంలేదని ఆక్రందన వ్యక్తం చేశారు. తక్షణమే గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించి మోటారు మరమ్మతులు చేయించి తాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకపోతే మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బొర్రా జోగయ్య, కుర్సం వెంకటేష్, కుర్సం కన్నయ్య, భారతి, చుక్కయ్య, మంగమ్మ, ప్రమీల, కవిత, పద్మ, ప్రియ, సున్నం దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె శిబిరంలో వడదెబ్బకు గురైన వీవోఏ

*ములకలపల్లి, మే 16 ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన ములకలపల్లిలో వీవోఏలు తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న విషయం విధితమే. మంగళవారం ఆ సమ్మె శిబిరంలో వీవోఏ ముదిగొండ మహాలక్ష్మి ఒక్కసారిగా వడదెబ్బకు గురై సొమ్మసిల్లి పోయింది. దీంతో స్థానిక వీవోఏలు హుటాహుటీన కొత్తగూడెం ఆసుపత్రికి తరలించి వైద్యం చేయిస్తున్నారు. వడదెబ్బకు గురికావడంతో తీవ్ర కడుపునొప్పి ఎదుర్కొంటుందని కుటుంబసభ్యులు చెబుతున్నారు. ఆమెను వీవోఏల అధ్యక్షురాలు కనకలక్ష్మి, లక్ష్మికుమారిలు ఆసుపత్రిలో బాధిత వీవోఏకు ధైర్యం చెబుతున్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని కోరుతున్నారు. మహాలక్ష్మిని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.



## పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జాబ్ క్యాలెండర్ ఆవిష్కరణ

*ములకలపల్లి, మే 16 ప్రభాతవార్త :*

ములకలపల్లి మండల కేంద్రంలోని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ ఈనెల 29న ఖమ్మంలో జరగబోయే జాబ్‌మేళాకు సంబంధించిన క్యాలెండర్‌ను, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ యాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిరుద్యోగ యువతకు 10వేల ఉద్యోగాలను, యువత భవిష్యత్ కోసం కల్పిస్తున్నందున యువత ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలో జాబ్‌క్యాలెండర్ గురించి అందరికీ తెలియచేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి, ఉపసర్పంచ్ శెనగపాటి అంజి, శెనగపాటి రవి, తిరుపతిరెడ్డి, ఉమేష్, సుధాకర్, మేకల రాజేష్, మిరియాల అవినాష్, గుంట్రు సాయి తదితరులు పాల్గొన్నారు.

## వేజ్‌బోర్డు జాప్యంతో కార్మికులకు నష్టం

*కోల్‌బెల్ట్, మే16, ప్రభాతవార్త*

వేజ్‌బోర్డు జాప్యంతో పాటు డీపీ గైడ్‌లైన్స్ మూలంగా అధికారులకు, కార్మికులకు మధ్య వేతనాల వ్యత్యాసం వస్తుందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు) మంద నరసింహారావు అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని వద్ద మంగళవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో కార్మికులను కలసి మాట్లాడారు. ఇప్పటికే వేజ్‌బోర్డ్ పరిష్కారం కావల్సి ఉండగా జాప్యం జరగటం వలన కార్మికుల వేతనాలు, అలవెన్స్‌ల విషయంలో నష్టం జరుగుతుందన్నారు. కోలిండియా యాజమాన్యం పూర్తిస్థాయి సమావేశాలు నిర్వహించి వేతన ఒప్పందంను అమలు చేయాలన్నారు. మరో వైపు కోలిండియా పరిధిలోని కోల్‌బ్లాక్‌లను వేలం వేయటం కోసం బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. కార్పొరేట్లకు అనుగుణంగా కార్మిక చట్టాలను మార్చి చట్టబద్దత లేని లేబర్‌కోడ్‌లను తయారు చేసి అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుందని ఈ విషయంలో కార్మిక వర్గం దృష్టి సారించాలన్నారు. ఆదాయపుపన్నును రద్దు చేయకుండా కోలిండియాలో అలవెన్స్‌లను సింగరేణిలో అమలు చేయటం లేదని ఆరోపించారు. సింగరేణిలో మారుపేర్ల విషయంలో యాజమాన్యం సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణికి తెలంగాణ రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలు బకాయి పడిన మొత్తంను తక్షణమే చెల్లించాలని, దేశంలోని బొగ్గు బ్లాకుల వేలంను రద్దు చేయాలని కోరారు. కోలిండియాలో ఉత్పత్తి అవుతున్న బొగ్గుకు టన్నుకు 4500 మించకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని, అదాని ఉత్పత్తి చేసే బొగ్గును 18 వేలకు కొనుగోలు చేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య, నాయకులు కంచ అయిలయ్య, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి బస్‌డిపో వైఖరి మారాలి

*భూపాలపల్లి, మే16, ప్రభాతవార్త*

పేద ప్రజల కోసం కాంగ్రేస్ ప్రభుత్వం కొనసాగించిన పల్లె వెలుగు బస్సులను బిఆర్ఎస్ ప్రభుత్వం అందినకాడికి దోచుకోవాలనే ఉద్దేశ్యంతో వాటికి ఎక్స్‌ప్రెస్ బోర్డులు తగిలించి నడిపిస్తున్నారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షుడు పసునూటి రాజేందర్ అన్నారు. పట్టణంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు అతి తక్కువ చార్జీలతో నడిపించిన పల్లె వెలుగు బస్ సర్వీస్‌లను ఎక్స్‌ప్రెస్‌లుగా మార్చి పేదలను దోచుకుంటున్నారని, ఈ దోపిడిపై హెచ్‌ఆర్‌సికి వెళ్లి పిర్యాదు చేస్తామని ప్రకటించారు. భూపాలపల్లి బస్‌స్టాండ్‌లో ప్రయాణికులకు అవసరమైన సదూపాయాలు, సౌకర్యాలు లేవని, కనీసం బస్ సర్వీస్‌లు రాకపోకల సమయ సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదని, అంబేద్కర్ విగ్రహం వద్ద వేచిఉండే ప్రయాణికులకు భద్రత లేకుండా పోయిందని, బస్ షెల్టర్ సైతం లేనందున వానకు తడిచి, ఎండకు ఎండి, చలికి వణకాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా నడిపిస్తున్న సూపర్ లగ్జరీ బస్‌ల సమయ సూచికలను ఏర్పాటు చేయాలని, సింగరేణి కార్మికులు నివసించే కాలనీలకు బస్ సర్వీస్‌లను ఏర్పాటు చేయాలని రాజేందర్ కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఇస్లావత్ దేవన్, అజ్మీర జంపయ్య, మహేష్‌రెడ్డి, రాంచంద్రయ్య, బేతెల్లి మధుకర్‌రెడ్డి, పిప్పాల రాజేందర్, బౌతు రాజేష్, కాగితోజు రమణాచారి, రాజిరెడ్డి, ఉస్మాన్, రాములు నాయక్ పాల్గొన్నారు.



# గ్రామీణ క్రీడల అభివృద్ధి సీఎం కేసీఆర్ లక్ష్యం

- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



లక్ష్మీదేవిపల్లి, మే 16 - ప్రభాతవార్త: గ్రామీణ క్రీడల అభివృద్ధి సీఎం కేసీఆర్ లక్ష్యం అని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి సీఎం కప్ పోటీలను మండలంలోని శ్రీరామచంద్ర డిగ్రీ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ పోటీలను ఆయన ప్రారంభించారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని, గ్రామీణ క్రీడల అభివృద్ధి ముఖ్యమంత్రి లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సోనా, ఏఎంసీ చైర్మన్ రాంబాబు, సొసైటి చైర్మన్ మండె వీరహన్మంతరావు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో రమేష్, ఎంపీవో శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి మనోహర్‌లు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యేతో చర్చించిన రజాక్

కొత్తగూడెం టౌన్, మే 16 - ప్రభాతవార్త:



స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ మర్యాద పూర్వకంగా కలిశారు. పాల్వంచలోని ఆయన స్వగృహంలో కలిసి వినతి పత్రం అందించారు. సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ కార్మిక పక్షాన పనిచేశామని, మున్ముందు కూడా కార్మికులకు ఏ కష్టం వచ్చినా, సమస్యను తీర్చడానికి ముందుంటానని అన్నారు.

## మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి మృతికి సంతాపం

పాల్వంచ క్రైం, మే 16 - ప్రభాతవార్త:



పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్య విభాగంలో ఔట్ సోర్సింగ్ కార్మికుడిగా పనిచేస్తున్న ఆత్మకూరి నీలకంఠ రాంబాబు (52) అనారోగ్యంతో మరణించారు. మంగళవారం బొల్లోరిగూడెంలోని ఆయన నివాసంలో ఉంచిన రాంబాబు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయనే కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో మున్సిల్ మేనేజర్ లోగాని సత్యనారాయణ, బొందిల రాంబాబు, సిరాజుద్దీన్, రవిశంకర్, గంగపురి వెంకటేశ్వర్లు, గద్దం రమణయ్య, యాసిన్, శంకర్‌రావు, శోభన్‌బాబు, వల్లపు యాకయ్య, కొప్పారపు రాములు ఉన్నారు.

## వృద్ధాప్య పెన్షన్ కోసం వృద్ధురాలి అవస్థలు

ఇల్లెందు రూరల్, మే 16 - ప్రభాతవార్త: మండలంలోని చల్లసముద్రం గ్రామ పంచాయతీ ముకుందాపురం గ్రామంలో నివసిస్తున్న పామర్తి వెంకటమ్మ ఇటీవల కాలంలో తన భర్త అంజయ్య అనారోగ్యంతో చనిపోయాడు. తనకు వస్తున్న పింఛన్ ఆగిపోయింది. తనుబతకడం చాలా ఇబ్బంది అయిపోయింది. పలుమార్లు ధరఖాస్తులు పెట్టుకున్నా తనని ఎవరు పట్టించుకోవడం లేదని వాపోయింది. వృద్దురాలు సమస్య పరిష్కారం చూపించి అధికారులు ఏనాటికి స్పందించడం లేదని చెప్పింది. ఎంపీడీవో కార్యాలయానికి పలుమార్లు వెళ్లి మొరపెట్టుకున్నా తన భర్త పేరు మీద ఉన్న పెన్షన్ తన పేరు మీదకు మారనవడం లేదని, గత మూడు సంవత్సరాల నుంచి ఎదురుచూస్తూనే ఉన్నా అధికారులు స్పందించడం లేదని, తనకు వెంటనే పింఛన్ ఇప్పించాలని కోరింది.

## రైతున్యాయ సహాయం కోసం అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్

కొత్తగూడెం లీగల్, మే 16 - ప్రభాతవార్త:



రైతు న్యాయ సహాయం కోసం అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ఏర్పాటు చేశారు. జిల్లా నుంచి 11మంది పారా లీగల్ వలంటీర్లు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్‌లో ఈ నెల 10, 11 తేదీలోలన నల్సర్ లా యూనివర్సిటీలో నిర్వహించిన రెండు రోజుల ట్రైనింగ్‌కు హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా నాలుగు అగ్రి లీడ్ క్లినిక్‌లు లోతువాగు, సుదిమళ్ల, గట్టుమల్లారం, దుమ్ముగూడెంలో ఏర్పాటు చేయడం జరిగిందని, శిక్షణ పొందిన పారాలీగల్ వలంటీర్లు రైతు దుక్కి దున్ని సాగు చేసి పంట చేతికి వచ్చే వరకు రైతు చట్టాల పట్ల అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో వలంటీర్లు రాజమణి, అనురాధ, హిమామ్, కవిత, రమేష్, అఖిల్ సాయి, కిషోర్ కుమార్, సతీష్ కండేల్వాల్, రామకృష్ణ, పవన్‌కల్యాణ్‌లు పాల్గొన్నారు.

## బీఎస్పీ విధి విధానాలపై గ్రామాల్లో చర్చ జరగాలి: కామేష్

సుజాతనగర్, మే 16 - ప్రభాతవార్త:



రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై తీవ్రంగా పోరాటం చేసేది బీఎస్పీ పార్టీ అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. ప్రతి రోజు వెయ్యి మంది ఓటర్లను కలుసుకునే కార్యక్రమంలో భాగంగా ఆయన మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి సుజాతనగర్ మండలం గరీబ్‌పేట గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న యువతీ యువకులు బీఎస్పీ పార్టీ విధివిధానాల గురించి చర్చించాలని అన్నారు. అప్పుడు మాత్రమే అసలైన నాయకత్వ లక్షణాలు వసానతయని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంపురి రాజు, మంద ప్రేంకుమార్, రోహిత్, జెట్టి తేజా, బెరెల్లి రాకేష్, మేకపోతుల వివేక్‌లు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌కు గేదె మృతి

సుజాతనగర్, మే 16 - ప్రభాతవార్త: సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం గ్రామానికి చెందిన చిలక నాగయ్య గేదె కరెంట్ షాక్‌తో మంగళవారం మృతి చెందింది. మేతకు వెళ్లిన గేదె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికారు. సింగభూపాలెం గ్రామం సమీపంలోని పంట చేనులో కరెంట్ తీగెలకు తగిలి గేదె మృతి చెంది కనిపించింది. దాని విలువ సుమారు రూ.80 వేలు ఖరీదు ఉంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు. జీవనాధారమైన గేదె చనిపోవడంతో కన్నీరు పర్యంతమయ్యారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.




## సీఎం కప్ పోటీలను ప్రారంభించిన ఎంపీపీ

చుంచుపల్లి, మే 16 - ప్రభాతవార్త:



మండలంలోని ధన్‌బాద్ పంచాయతీలో ఉన్న సెయింట్ జోసెఫ్ హైస్కూల్ ప్రాంగణంలో చీఫ్ మినిస్టర్ కప్ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కారర్యక్రమంలో ఎంపీడీవో మంగమ్మ, తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపీవో సత్యనారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ మెంబర్, ఆరీఫ్‌ఖాన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఐన్యూస్ విలేఖరికి ఆర్థిక సాయం

జూలూరుపాడు, మే 16 - ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదానికి గురై బాధపడుతున్న ఐన్యూస్ రిపోర్టర్ తంబర్ల పుల్లారావు అలియాస్ కల్యాణ్‌ను ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ విజయబాయి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. మీరు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్‌రావు, నర్సింహారావు, పోతురాజు నాగరాజు, శిరంశెట్టి భూపతిరావు, నరిసనంహారావు, కోట కుమార్, కాకటి లక్ష్మీనారాయణ, కాకటి నగేష్, పోతురాజు సుదర్శన్, మందా సురేష్, దేవేందర్, పోతురాజు రాములు, వేలాల ప్రదీప్, కత్తి గోపి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్యాసింజర్ రైళ్లను తక్షణం నడపాలి

కొత్తగూడెం టౌన్, మే 16 - ప్రభాతవార్త:



బీడీసీఆర్ రోడ్డు నుంచి డోర్నకల్ వెళ్లే ప్యాసింజర్ రైళ్లను తక్షణం నడపాలని, గత ఏడాది మంజూరైన డబుల్‌లైన్ పనులు వెంటనే చేపట్టాలని కొదమసింహం పాండురంగాచార్యులు కోరారు. ఈ మేరకుసౌత్ సెంట్రల్ రైల్వే జీఎం, డీఆర్ఎం, బీడీసీఆర్ రోడ్డు ఏరియా మేనేజర్లను కలిసి వినతి పత్రం అందించారు. మెయిల్ ద్వారా రైల్వే సెక్రటరీకి డీఆర్ఎంకు పంపించారు. ఈ కార్యక్రమంలో మేదరమెట్ల పురుషోత్తం, కొండి గణేష్, కల్లూరు కృష్ణ, సతీష్ యాదవ్, పవన్‌కల్యాణ్, సాయి, శంకర్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## డెంగ్యూ నివారణ దినోత్సవ అవగాహన ర్యాలీ

ములకలపల్లి, మే 16 ప్రభాతవార్త : ములకలపల్లి మండలంలో మంగపేట పీహెచ్‌సీ వైద్యులు సాయికల్యాణ్ ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ అవగాహన దినోత్సవ నివారణ ర్యాలీ, మానవహారం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. అనంతరం ములకలపల్లి ప్రధాన సెంటర్‌లో ర్యాలీ అనంతరం మానవహారం చేశారు. మొదటి, రెండవ ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీ, తదితరులున్నారు.

# సదా మీ సేవలో...

- జీఎస్ఆర్ ట్రస్టుతో సేవా కార్యక్రమాల్లో గడల
- జనహిత కార్యాలయం నుంచి సేవలు
- సేవా కార్యక్రమాలే ఆయుధంగా జనం హృదయాల్లో
- ఉచిత వైద్య శిబిరాలతో కార్పోరేట్ వైద్యం
- జాబ్‌మేళాలతో నిరుద్యోగులకు ఉపాధి
- జీఎస్ఆర్ ట్రస్టు ద్వారా కార్పోరేట్ స్థాయి ఉచిత వైద్యం
- సేవకుడిలా ఉంటా... ఆదరించండి...

*కొత్తగూడెం, మే 16 - ప్రభాతవార్త:* ఒకప్పుడు హెల్త్ డైరెక్టర్‌గానే అందరికీ సుపరిచితులైన డాక్టర్ గడల శ్రీనివాసరావు... ఇప్పుడు జీఎస్ఆర్ ట్రస్టుతో అందరికీ నోటా శబాష్ అనిపించుకుంటున్నారు... తాను ఎంచుకున్న మార్గం సేవ... ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యం అని... తన ఊపిరి ఉన్నంత వరకు చేతనైనంత సాయం... ఆపదలో ఉన్న వారికి నేనున్నా అనే భరోసా... వారికి తోచినంత సాయం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు మన డాక్టర్ సాబ్... తాను ఎంచుకున్న బాటలో రాళ్లు.. ముళ్లుంటాయని తెలుసు కానీ... తాను సంపాదించిన సంపాదనలో అధిక మొత్తంలో పేదలకు సాయం చేయాలనే ధృఢ సంకల్పంతో ముందుకొచ్చారు... కరోనా కష్టకాలంలో రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తూ ఎల్లప్పుడు పర్యవేక్షణ చేసిన డాక్టర్ గడల





శ్రీనివాసరావు ఇప్పుడు తాను పుట్టి పెరిగిన నియోజకవర్గానికి మేలు చేయడానికి దిగివచ్చారు... ఎవరో వస్తారు.. ఏదో చేస్తారు అని ఎదురుచూడకుండా మనకు తోచినంత సాయం మన ప్రాంతానికి చేద్దామనే ఆలోచనతోనే తాను వచ్చానని చెప్పుకొచ్చారు... తాను అనుభవ పూర్వకంగా తెలుసుకున్న వాటిలో అతిముఖ్యమైనవి "విద్య, ఆరోగ్యం, ఉపాధి, ఉజ్వల భవిష్యత్తు".. ఈ నాలుగింటిని ప్రజలకు అందిస్తే వారు మరింత అభివృద్ధి చెందుతారని గ్రహించారు. నిరుపేదలకు ఉచిత విద్య, వారికి ఉచిత వైద్యం, చదువు తర్వాత మంచి ఉపాధి కల్పిస్తే... వారి భవిష్యత్తు ఉజ్వల భవిష్యత్తుగా మారుతుందని ఆయన ఆలోచించి డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టును నెలకొల్పారు... ఒకటా రెండా... ఇలా చెప్పుకుంటు పోతే ఎన్నో ఉన్నాయి... ఆయన వచ్చిన అనతి కాలంలోనే ప్రజలకు మరింత చేరువయ్యారు. సేవా కార్యక్రమాలతోనే ప్రజల్లోకి దూసుకెళ్తున్నారు. తాను చెప్పేవి ఒట్టి మాటలుకావని నిరూపిస్తున్నారు. ఎందుకంటే ఎవరైనా స్టేజి ఎక్కి మైక్ పట్టుకుంటే పూనకం వచ్చినట్లు అది చేస్తాం... ఇది చేస్తాం అని చెప్తారు కానీ ఆచరణలో అది శూన్యమవుతుంది... కానీ డాక్టర్ గడల శ్రీనివాసరావు ముందుగా చేసి చూపించిన తర్వాతనే దాని గురించి ప్రజలకు చెప్తారు. అది మన హెల్త్ డైరెక్టర్ స్టైల్... ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండాలనే నానుడిని నిజం చేస్తున్నారు. హెల్త్ డైరెక్టర్ స్థాయిలో ఉన్నా కానీ సామాన్యుడిలా తిరుగుతూ ప్రజల్లో ఒకడిలా మెదులుతూ వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించేందుకు వచ్చిన మహనీయుడిలా మారారు. తాను సేవ చేయడానికే వచ్చానని, తాను చేయగలిగేంత సాయం చేస్తానని చెప్తూ ఆ రీతిగా ఆచరణలో చేసి చూపిస్తున్నారు.

### - జీఎస్ఆర్ ట్రస్టుతో సేవా కార్యక్రమాల్లో గడల

తాను ఎంచుకున్న వృత్తి ఎంతో పవిత్రమైంది... ఎవరికి ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా వైద్యమో రామచంద్ర అంటూ వైద్యుడిని మొక్కక తప్పదు. ఎందుకంటే అనారోగ్య సమస్య నుంచి విడుదల కల్పించేది కేవలం భూమి మీద ఉండే వైద్యులు మాత్రమే. అంతని పవిత్రమైన వైద్య వృత్తిలో అంచెలంచెలుగా ఎదిగారు. రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ స్థాయిలో ఉండి తన వైద్య సేవలను మరింత విస్తృత పర్చారు.



తాను పుట్టిపెరిగిన నియోజక వర్గానికి ఏదో ఒకటి చేయాలనే ధృడ సంకల్పంతో కదిలారు. డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టును స్థాపించారు. 'విద్య, ఆరోగ్యం, ఉపాధి, ఉజ్వల భవిష్యత్తు' అనే



మెయిన్ క్యాప్షన్‌తో ట్రస్టును ఏర్పాటు చేసి ఆ రీతిలో సేవలో ముందుంటున్నారు. ఎక్కడ ఎవరికి ఏ చిన్న



కష్టం వచ్చినా తానున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. అసలు జీఎస్ఆర్ ట్రస్టు చేసే సేవలను చ ఊసిన వారు ఫిదా అవుతున్నారు. అలాంటి సేవా కార్యక్రమాలు ఎవరు చేసి ఉండరని ప్రజలు చెప్తున్నారు. జీఎస్ఆర్ ట్రస్టు ద్వారా పాల్వంచ, సుజాతనగర్ ప్రాంతాల్లో మెగా హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేసి హైదరాబాద్‌లోని కార్పోరేట్ ఆస్పత్రుల వైద్యులు, సిబ్బందిని రప్పించి వారి ద్వారా అన్ని రకాల వ్యాధులకు వైద్య సేవలు అందించారు. ఉచిత కన్సల్టేషన్‌తో పాటు ఉచితంగా మందులు, అన్ని రకాల పరీక్షలు కూడా ఉచితంగా అందించారు. కొన్ని వేల మంది ఈ క్యాంపుల్లో పాల్గొని వైద్య సేవలు పొందారు. హెల్త్ క్యాంపుల్లో పాల్గొన్న వృద్దులను ఆప్యాయంగా పలకరిస్తూ... అమ్మా... ఏమైంది... నీ సమస్య ఏంటి...ఎక్కడి నుంచి వచ్చావ్... అయ్యా బాగున్నావా... ఆరోగ్యం ఎట్లుంది అంటూ ఆప్యాయతను కనపరుస్తూ వృద్దుల ఆశీస్సులు అందుకున్నారు. తాను ఎంచుకున్న మార్గం కేవలం సేవ చేయడమేనని, అడ్డుకోవాలని ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ఏం పర్వాలేదని, అరచేతితో సూర్యుడిని ఆపాలని చూస్తే అది వారి అవివేకమే అవుతుందని ఆయన సభా వేదికల ద్వారా ఎవరైతే తన సేవా కార్యక్రమాలకు అడ్డుగా ఉంటున్నారో అలాంటి వారికి చెంప పెట్టులా సమాధానమిస్తున్నారు.

### - జనహిత కార్యాలయం నుంచి సేవలు

తాను ఎప్పుడోసారి రావడం... మరలా రాజధానికి వెళ్లిపోవడం... ఆయన ఇక్కడికి వచ్చి ఏం చేస్తాడు... అని ఎవరైతే కామెంట్ చేస్తారో అలాంటి వారికి మంచి గుణపాటం చెప్పేలా డాక్టర్ గడల శ్రీనివాసరావు జిల్లా కేంద్రంలోనే 'జనహిత' కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఆయన ఏర్పాటు చేసిన కార్యాలయం పేరులోనే జనహితం అని పెట్టారు. అంటే ప్రజలకు సేవ చేయడమే అని నిరూపించుకున్నారు. జనహిత కార్యాలయం వేదికగా ఎన్నో సేవలు అందిస్తున్నారు. రోజూ ఎవరో ఒకరు వచ్చి సాయం కోసం అడిగిన వారికి కాదనకుండా లేదనకుండా సాయం చేస్తున్నారు. కార్పోరేట్ వైద్యం చేయించుకోలేని వారు... లక్షలు వెచ్చించి వైద్య సేవలు పొందలేని వారు జనహిత మెట్లు ఎక్కడానే వెంటనే వారిని ఆదరించి హైదరాబాద్‌లోని కార్పోరేట్ ఆస్పత్రులకు రిఫర్ చేస్తూ వారు వెళ్లినప్పటి నుంచి వైద్యం చేయించుకొని తిరిగి వచ్చేంత వరకు పూర్తి ఉచితంగా రవాణా ఖర్చులను కూడా జీఎస్ఆర్ ట్రస్టు ద్వారా భరిస్తూ నిరుపేదలకు మరింత ఆసరాగా నిలుస్తున్నారు. ఎంతో మందికి అరుదైన శస్త్ర చికిత్సలు చేయిస్తూ నియోజకవర్గ ప్రజలకు నేనున్నా అంటూ ధైర్యం ఇస్తున్నారు.

### - సేవా కార్యక్రమాలే ఆయుధంగా జనం హృదయాల్లో

జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేసిన అనతి కాలంలోనే హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తున్నారు. ప్రస్తుత వేసవి కాలంలో పాదచారులు, వాహనదారుల దాహార్తిని తీర్చడం కోసం కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, మండలాలు, ప్రధాన సెంటర్లలో చలివేంద్రాలను ఏర్పాటుచేసి చల్లటి నీటిని అందిస్తున్నారు. వేసవిలో ప్రజలు నీటి కష్టాలు పడుతుంటే చూసి ఆగలేక రెండు వాటర్ ట్యాంకర్లను కొనుగోలు చేసి ఎవరైతే తమ వార్డులో, కాలనీల్లో నీటి సమస్య ఉందని సమాచారం ఇస్తారో వెంటనే ఆ ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా ఉచితంగా నీటిని అందిస్తారు. ఆస్పత్రుల్లో బెడ్స్‌ను అందించారు. అదే విధంగా టీబీ రోగులకు మంచి పౌష్టికాహారం అందించే లక్ష్యంతో బియ్యం, గుడ్లు, పౌష్టికాహారం, నగదును మూడు నెలలకు ఒకసారి అందిస్తున్నారు. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. సర్వమతాలను గౌరవిస్తూ వారి పండుగలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ముస్లీంల పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా కొత్తగూడెంలో ఈద్‌మిలాప్ నిర్వహించి వేలాది మందికి భోజనాలు అందించారు. మహిళలను గౌరవిస్తూ వారు చేసే పండుగలలో కొత్తదనం తీసుకురావడం కోసం సంక్రాంతి పండుగ నాడు ఎవరి ఇంటి ముందు వారు ముగ్గులు వేసుకొని సెల్ఫీ దిగి పంపితే వాటిలో అందంగా ఉన్న వాటిని ఎంపిక చేసి బహుమతులు కూడా అందించారు. మహిళా దినోత్సవాన్ని ఏర్పాటు చేసి మహిళా మణులను సన్మానించుకున్నారు. కార్మిక దినోత్సవం సందర్భంగా శ్రామిక శక్తి అవార్డులను అందించారు. జిల్లా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న వారికి ఉచితంగా భోజన సదుపాయం కల్పించారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండేందుకు నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా మూడు రోజుల పాటు శిక్షణా తరగతులను ఏర్పాటు చేశారు. మహిళా శక్తి కార్యక్రమంలో కాటికాపరి, ఆటో డ్రైవర్ పలు రంగాల్లో పనిచేస్తున్న మహిళలను గుర్తించి సన్మానించారు. మండుటెండల్లో దాహం తీరనచడం కోసం గడపగడపకు నీటి సదుపాయం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. క్రీడా పోటీలు ఎక్కడ జరిగినా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజా క్షేత్రంలో తన సహాయ సహకారాలు అందిస్తున్న గడల లాంటి మంచి మనస్సున్న వ్యక్తి ఎన్నికల బరిలో నిలిస్తే ఖచ్చితంగా గెలిపించుకుంటామంటూ ప్రజలు చెప్పకనే చెప్తున్నారు.



ఆయన ద్వారా సాయం పొందిన వారు ఆయన రుణం ఎలా తీర్చుకోవాలంటూ ఆలోచిస్తున్నారు. అయితే నిరంతరం మీ సేవకుడిలా ఉంటానని, ఒక్కసారి అవకాశం ఇవ్వండి... నాయకుడిలా మీతో ఉంటూ మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని పలు సందర్భాల్లో ఆయన చెప్పిన మాటలను బట్టి ఈసారి ఎన్నికల బరిలో నిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# సకాలంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

**వర్షాకాలం సీజన్ నాటికి ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి**

**వీసీ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ,సహకార మార్కెటింగ్ శాఖల మంత్రి నిరంజన్‌రెడ్డి**



ఖమ్మం, మే 16, ప్రభాతవార్త: ముందస్తు ప్రణాళికతో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ,సహకార మార్కెటింగ్ శాఖల మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాదులోని డా. బీఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు , పోలీస్‌శాఖ ఉన్నతాధికారులతో కలిసి వానాకాలం సీజన్ ముందస్తు ఏర్పాట్లపై జిల్లా వ్యవసాయ అధికారులు,టాస్క్‌ఫోర్స్ అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించి రైతులకు కోట్లాది మందికి ఉపాధి కల్పించడం జరుగుతుందని , గడిచిన 9 ఏళ్లలో వ్యవసాయ రంగానికి దాదాపు 4.5 లక్షల కోట్లు కేటాయించడం జరిగిందని దేశంలో మనకంటే రెండు, మూడు రెట్లు పెద్ద రాష్ట్రాలలో సైతం ఇతర భారీగా ఖర్చు చేయలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న రైతు అనుకూల విధానాల కారణంగా వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని నాణ్యమైన ఎరువులు,విత్తనాలను అందించడంతో పాటు పంట దిగుబడి అధికంగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన మేరకు విత్తనాలు, ఎరువులు స్టాక్ ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కఠిన వైఖరికారణంగా ప్రస్తుత కాలంలో నకిలీ విత్తనాలు మార్కెట్‌లో దాదాపు మాయమయ్యాయని అక్కడక్కడా ఉన్న నకిలీలను పూర్తిగా అరికట్టాలని, అమాయకులకు ఇబ్బంది కలిగించరాదని అన్నారు. క్షేత్ర స్థాయిలో సమాచారం సేకరించి పక్క రాష్ట్రాల నుంచి వచ్చే నకిలీ విత్తనాలు, ఎరువులపై దృష్టి పెట్టి పకడ్బంధీగా నియంత్రించాలన్నారు. దేశంలో ఉన్న విత్తన అవసరాలలో 60 శాతం మేర తెలంగాణ నుంచి సరఫరా చేస్తున్నామని దేశానికి విత్తన భాండాగార తెలంగాణ ఆవిర్భవించిందని తెలిపారు. తెలంగాణలో ఉన్న విత్తన ఉత్పత్తి పరిశ్రమలకు ఇబ్బంది కలగకుండా నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి సరఫరా అయ్యే నకిలీ విత్తనాలకు సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్టుల వద్ద నిఘా పెంచాలని మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్‌లో అధనపు కలెక్టర్ మధుసుధన్, డిసిపి ఏఎస్‌సి . బోష్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూయ, అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.




## డిగ్రీ ఫలితాలలో ఆర్జేసి విద్యార్థుల ప్రతిభ





ఖమ్మం విద్యా విభాగం, మే 16, ప్రభాతవార్త: కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ ఫలితాలో ఖమ్మం ఆర్జేసీ కళాశాల విద్యర్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారని కళాశాల చైర్మన్ గుండాల కృషమంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఎస్సీ మ్యాథ్స్ విభాగంలో ఎండి. సనా జబీన్ 8.34, బిజెడ్‌సిలో వి. నిహారిక 8.61 పాయింట్లు, వినిఖిల్ 8.35, ఎస్‌కె. ఫాతిమా 8.30, ఎల్. జమున 8.16, సిహెచ్. వినీషా 8.13, బి. కవిత 8.02, ఎస్‌కె. రేష్మా 8.02 పాయింట్లు సాధించారని తెలిపారు. అదే విధంగా బి.ఎ విభాగంలో ఎస్‌డి. ఇప్తిసం 8.51 పాయింట్లు సాధించారు. బి. కాం లో కె. మానస 8.89, జి గోపిక 8.76, బి. దీప్తి 8.19,ఎస్‌కె. రుస్తుం అలీ 8.16,జి త్రిష 8.10, మహేశ్వరి 8.03 పాయింట్లు సాధించారని తెలిపారు. ఈసందదర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, ప్రిన్సిపల్ ఎ. లింగయ్య ,అ ధ్యాపకులు ఆంజనేయులు తదితరులు అభినందించారు.

# ప్రభుత్వ విద్య సంస్థలను బలోపేతం చేయాలి

**-ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల రద్దు చేయాలి: పీడీఎస్‌యు**




ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: పీడీఎస్ ఖమ్మం జిల్లా కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం లెనిన్ నగర్‌లోని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా డపిఎస్‌యు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్.ఉపేందర్, జి.మస్తాన్‌లు పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్య సంస్థలను కాపాడాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలను రద్దు చేయాలని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్న కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా బడా కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఇచ్చి ఆ హామీని పక్కదారి పట్టించారని అన్నారు. ప్రభుత్వ విద్య సంస్థలను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వాలు బడా కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ము కాస్తూ విద్యార్థుల ప్రాణాలు తీసిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో కనపడుతుంది. ఖమ్మం నగరంలోని కొన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో అనుమతులు లేకుండా బిల్డింగులు నడిపిస్తున్నరాని, వాటిపై చ్యలు తీసుకోకుండా జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని, అడ్మిషన్ల పేరుట కొన్ని కళాశాలలు గ్రామాలకు వెళ్ళి విద్యార్థుల దగ్గర నుంచి అడ్మిషన్ చేస్తూ విద్యార్థులను ఇబ్బందులు పెట్టిన పరిస్థితి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కనపడుతుందని, ఏవైతే కళాశాలు ఉన్నాయో ఆ కళాశాలపై చర్యలు తీసుకోవాలని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న బడా కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలని, విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కరించకపోతే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఉద్యమాలు నిర్వహిస్తామని కేసీఆర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జి.గోపి, రామకృష్ణ, సాగర్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ జేఏసీ నాయకత్వం కార్మికులను ఐక్యంగా నిలపాలి

**-కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలి**

**-ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఆర్టీసీ కార్మికుల పని పరిస్థితుల్లో మార్పులు, సమస్యల పరిష్కారం, ఆర్టీసీ ఉద్యోగుల పొదుపు, పరపతి సహకార సంఘం(సిసిఎస్) పరిరక్షణ కోసం మూడు సంఘాలతో ఉన్న జేఏసీ నాయకత్వం ఆర్టీసీ కార్మికులను ఐక్యంగా నిలిపేందుకు కృషి చేయాలని, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని ఆర్టీసీ స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం) రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు జేఏసీ నాయకత్వనికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం ఆర్టీసీ ఖమ్మం డిపో కమిటీ కార్యదర్శి గుండు మాధవరావు ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలి అనే కరపత్రాలను కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యకులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికోద్యమంపై ఆంకలు ఉన్నప్పటికీ ఆర్టీసీ కార్మికుల సమస్యలపై జాయింట్ యాక్షన్ కమిటీగా ఆందోళనలు నిర్వహించి కార్మికుల సమస్యలను అటు ప్రజలుకు, ప్రభుత్వం దృష్టికి తీసుకురాగలిగామని తెలిపారు. ఆర్టీసీలో కార్మిక సంఘాలకు ఎన్నికల నిర్వహణ పట్ల స్పష్టత వచ్చినప్పుడు కార్మిక సంఘాలుగా తమ ఎత్తుగడలతో ఎన్నికలలో పాల్గొనవచ్చని, ప్రసుత్తం ఆర్టీసీ కార్మికులు తీవ్రమైన నిరాశా నిస్పృహలతో ఉన్నారని పెరిగిన పని భారాలు ఒకపక్క, రోజురోజుకూ పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు మరో పక్క, అమలు కావలసిన వేతన సవరణలు సకాలంలో అమలు కాకాపోవడంతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఆర్టీసీ కార్మికుల కుటుంబాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకని జేఏసీ నాయకత్వం సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలకు రూపకల్పన చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# సీసీ రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ నీరజ



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం కార్పొరేషన్ 49, 50, 58వ డివిజన్‌లలో మంగళవారం సాయంత్రం సుడా నిధులు రూ.90లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు నిర్మాణ పనులకు ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొరెపల్లి శ్వేత, రాపర్తి శరత్, 49,50,58 డివిజన్ల ముఖ్య నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, ఉటుకురి రవికాంత్, మన్నే వెంకట్ రమణ, రంగచారి, పల నాగేశ్వరరావు, గంట భీమయ్య, గోరంట్ల రవి, మహేష్, రామయ్య, మందలు ప్రవీణ్, గుమ్మడి రామకృష్ణ చారి, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు డిఈ రంగారావు, స్వరూప రాణి, కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.




## షిఫ్టు టైమింగ్స్ మార్చాలి

**-మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 16:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సుమారు 50 డిగ్రీలకు పైగా తీవ్రమైన ఉష్ణోగ్రతలు నమోదు అవుతు న్నాయని కార్మికుల ఆరోగ్య దృష్ట్యా షిఫ్టు టైమింగ్స్ మార్చాలని ఏఐటీయూసీ ఏరియా బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన మంగళవారం పీవీ కాలనీలోని కేఎల్ మహేంద్ర భవన్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. యాజమాన్యం వెంటనే వేసవి రక్షణ చర్యలను చేపట్టాలని, షిఫ్టు టైమింగ్స్ మార్చాలని అన్నారు. ముఖ్యంగా పీకేఓసీ, కేసీహెచ్‌పీ, మణుగూరు ఓసీ చెక్‌పోస్టుల వద్ద విపరీతమైన దుమ్ము, దూళీ కారణంగా వాహనాలు కనబడే పరిస్థితి లేదన్నారు. ఆయా గనుల రహదారులపైన వాటర్ స్ప్రే నామమాత్రంగానే ఉంటుందని సరైన రెస్ట్ షెల్టర్లు లేవన్నారు. ఫస్ట్ షిఫ్టు టైమింగ్స్ మధ్యాహ్నం 12 గంటల వరకు రెండో షిఫ్టు సాయంత్ర 4 గంటల తరువాత మొదలయ్యేట్లు యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో గోపిశెట్టి శివయ్య, సురేందర్, ఆవుల నాగరాజు, సందీప్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నరహరి తదితరులు పాల్గొన్నారు.

## మండుటెండలతో కార్మికులు విలవిల

**-మణుగూరు ఏరియా సీఐటీయూ బ్రాంచి సెక్రటరీ వి.వెంకటరత్నం**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 16:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో రికార్డు స్థాయిలో వేసవి ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని మండుటెం డలకు ఓసీలో కార్మికులు విలవిలలాడుతున్నారని ఏరియా సీఐటీయూ బ్రాంచి సెక్రటరీ వి.వెంకటరత్నం అన్నారు. ఆయన మంగళవారం పీవీ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అత్యధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఎండ దెబ్బకు కార్మికులు అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. సింగరేణి సంస్థ యాజమన్యాం పని గంటలు కుదించి రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో ఈవీఎంవీ ప్రసాద్, ఈశ్వర్‌రావు, రాంమూర్తి, లక్ష్మణ్‌రావు, ప్రభాకర్‌రావు, బిక్షపతి, విల్సన్‌రాజు, బుచ్చిరెడ్డి, రాజు, సుమన్, శివకుమార్, రామకృష్ణ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త కొండాపురంలో మంచినీటి సమస్య పరిష్కరించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, మే 16:*

సింగరేణి పునరావాస గ్రామం కొత్త కొండాపురం గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించాలి కోరుతూ గ్రామస్తులు మంగళవారం మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావులను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు నాసర్‌పాషా, నర్సింహారావు, శ్రీనివాస్, పాపారావు, రవి, ఇందు, వెంకటరమణ, నాగస్వరూప, గౌరీ, సరోజినీ, నర్సమ్మ, అమ్ములమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పని వేళల్లో మార్పులు చేయాలి

**-మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 16:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో వేసవి నేపథ్యంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని ఓపెన్ కాస్ట్ నిప్పుల గుండంగా మారుతున్నందున పని వేళల్లో మార్పులు చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన మంగళవారం పీవీ కాలనీలోని టీబీజీకేఎస్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భానుడి ప్రతాపంతో ఉదయం 8 గంటల నుండే ఎండ తీవ్రత విపరీతంగా ఉంటుందని బయటకు రావాలంటే ప్రజలు వనికిపోతున్నారన్నారు. 200 మీటర్ల లోతుకుపైగా ఓపెన్ కాస్ట్‌లో విధులు నిర్వహించే కార్మికులు మండుటెండలను తట్టుకోలేక అల్లాడిపోతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఉదయం షిఫ్టు 6 గంటల నుండి 12 గంటల వరకు, సెకండ్ షిఫ్టు సాయంత్రం 4 గంటల నుండి 12 గంటల వరకు మార్పులు చేసే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అబ్దుల్ రవూఫ్, డి.వీరభద్రయ్య, కపా శివాజీ తదితరులు పాల్గొన్నారు.

**కొండాపురం మైన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి :** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గనిని టీబీజీకేఎస్ ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు మంగళవారం సందర్శించి అక్కడ పని చేస్తున్న కార్మిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తొలుత గని మేనేజర్ బీరెడ్డి వెంకటేశ్వర్లుతో సమావేశమై కార్మికుల సమస్యలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా అండర్‌గ్రౌండ్ మైన్ నందు త్రాగునీటి సరఫరా సక్రమంగా లేదన్నారు. మైన్‌కు నిర్దేశించిన పేడే, పీహెచ్‌డీల సంఖ్య ప్రస్తుతం నిర్వహిస్తున్న పనులకు సరిపోవడం లేదని వాటి సంఖ్యను పెంచాలని కోరారు. కార్మికుల సమస్య పరిష్కరించేందుకు యాజమాన్యం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అన్ని సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఫిట్ సెక్రటరీ నాగెల్లి వెంకటేశ్వర్లు, సురేష్, పవన్‌కుమార్, గాంధీ, జహీర్, ఉస్సేన్‌రెడ్డి, రమేష్, సతీష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరును కలిసిన తారాప్రసాద్

*మణుగూరు, ప్రభాతవార్త, మే 16:*



భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణను మంగళవారం మణుగూరు మండలానికి చెందిన సామాజిక సేవకులు, అమ్మానాన్న వృద్ధాశ్రమ నిర్వహకులు భూక్య తారా ప్రసాద్ కలిశారు. తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను బీజేపీ జిల్లా అధ్యక్షుడికి వివరించినట్లు తన సహకారం వృద్ధాశ్రమానికి ఉంటుందని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ

*మణుగూరు, ప్రభాతవార్త, మే 16:*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా దోమ తెరలు వాడాలనే తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, డాక్టర్ నిషాంత్, పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళ పోస్టర్ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, మే 16:*



ఈ నెల 29న ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివా సరెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన మంగళవారం మణుగూరులో తన నివాసంలో మెగా జాబ్ మేళ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ నెల 29న ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్స్ నందు జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు, ఈ అవకాశం నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. వైస్ ఎంపీపీ కేవీరావు, ఉపసర్పంచ్‌లు పుచ్చకాయల శంకర్, గోరంట్ల కనకయ్య, తరుణ్‌రెడ్డి, వీరంకి వెంకట్రావ్‌గౌడ్, రాజేష్, టీవీ సుబ్బారెడ్డి, పల్లపు తిరుమలేష్, కటుకూరి శ్రీనివాస్‌రావు, పాతూరి వెంకన్న, దొడ్డపనేని ముధుకుమార్, కుంజా నాగేశ్వరరావు, రాము, రాజేంద్రప్రసాద్, నరేష్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**-మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 16:*



అన్ని గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలం దమ్మక్కపేట గ్రామపంచాయతీలో పర్యటించారు. తొలుత గ్రామపంచాయతీ బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి సైనికుడిలా పని చేయాలని కోరారు. అనంతరం చిక్కుడుగుంట వాటర్ ట్యాంక్ వద్ద కాలువల్లో వేస్తున్న వ్యర్థాలను చూసి చికెన్ దుకాణదారులకు నోటీసులు జారీ చేయాలని, అక్కడ శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ అధికారులను కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ముత్యం బాబు, సర్పంచ్ కుర్సం రాంబాబు, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, దరాజ్ వెంకటేశ్వర్లు, పెంనుగోండ శ్రీనుబాబు, తంతరపల్లి కృష్ణ, దార్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభించిన ప్రభుత్వ విప్ రేగా

**క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న సర్కార్**

*కరకగూడెం,ప్రభాతవార్త:*

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీఎం కప్ క్రీడలను ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు,ఎంపీపీ రేగా కాళిక ప్రారంభించారు.ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజంగా ఉంటాయని,క్రీడాకారులు క్రీడా దీక్షతో ఆడాలని అన్నారు గ్రామీణ స్థాయి క్రీడాకారలును ప్రోత్సహించడానికి ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తుందన్నారు.మండల స్థాయిలోని విజేతలను జిల్లా స్థాయిలో,జిల్లా స్థాయిలోని విజేతలను రాష్ట్ర స్థాయిలో ఆడించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. కరకగూడెం మండలంలోని తాటిగూడెం గ్రామంలో మంగళవారం సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంబోత్సవంలో ఆయన ముఖ్య అతిధిగా హజరై క్రీడా కారలను పరిచయం చేసుకొని, ఆటలను ప్రారంభించారు.కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసాన్ని,ఆత్మవిశ్వాసాన్ని పెంపోందించు కోవచ్చని ఆమె అన్నారు. ప్రజా ప్రతినిధులు,అధికారులు,క్రీడా కారులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య లేకుండా చూడాలి



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

ఇల్లెందు పట్టణంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం పట్టణంలోని 24వ వార్డులో వార్డు కౌన్సిలర్ తారతో కలిసి పర్యటించారు. వార్డులో తాగునీటి సమస్య, రోడ్ల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పట్టణంలో విస్తృతంగా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడంతో ముందస్తుగా కౌన్సిలర్లు, అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. వార్డులలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం ఎలా నిర్వహించాలో చర్చించారు. ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించి, అనుమతి లేని పంపు కనెక్షన్లు గుర్తించడంతో పాటు వాటిని రెగ్యూలేషన్ చేయాలని సూచించారు. బిల్లులు వసూలు చేయడంతో పాటు ఎండాకాలంలో తాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కమీషనర్ అంకుషావలి, కౌన్సిలర్లు సయ్యద్ ఆజాం, చీమల సుజాత, కుమ్మరి రవీందర్, అంకెపాక నవీన్‌కుమార్, డీఈ రామకృష్ణ, ఏఈ శంకర్, మున్సిపల్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

# ఇల్లెందులో ప్రారంభానికి సిద్ధమైన డయాలసిస్ సెంటర్

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్ ప్రారంభానికి సిద్ధమైంది. ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ప్రత్యేక చొరవతో, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సహకారంతో డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబునాయక్ ప్రత్యేక చొరవతో పట్టణంలో రూ.45 లక్షల వ్యయంతో కూడిన డయాలసిస్ సెంటర్ పనులు త్వరితగతిన పూర్తయ్యాయి. గతంలో కిడ్నీ రోగ వస్తే ప్రాణాలు పోయేంత పని అవ్వడమే కాకుండా, వ్యవప్రయాసలు, తిండీ తిప్పలు ఓర్చుకొని హైదరాబాద్ వరకు వెళ్లి డయాలసిస్ చేయించుకునే వారు. ఇప్పుడు ఆ



పరిస్థితికి చరమగీం పాడారు. హైదరాబాద్‌లోని గాంధీ, ఉస్మానియా, నిమ్స్ వంటి ఆస్పత్రులకే పరిమితమైన సేవలు ఏకంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో 102 కేంద్రాలకు సేవలు పెంచి విస్తృత పరిచారు. దూర ప్రాంతాలకు వెళ్లకుండా పేద ప్రజల చెంతకే డయాలసిస్ సేవా కేంద్రం ఏర్పాటు చేయడంతో బాధితులకు వరంగా మారింది. ఇల్లెందు పట్టణంలోనే ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ప్రత్యేక చొరవతో డయాలసిస్ సేవలు అందించబోతున్నారని తెలపడం ప్రజలు హర్షిస్తున్నారు. ఇన్ఫెక్షన్లు సోకకుండా దేశంలో తొలిసారి సింగిల్ యూజ్ డయలైజర్ పద్ధతి అనసరిస్తుండగా, పేషంట్లకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు ఆసరా పింఛన్ డయాలసిస్ కేంద్రానికి చేరుకునేందుకు వీలుగా ఉచిత బస్‌పాస్‌లను కూడా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అధికారులు తెలిపారు. ఇల్లెందు ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారులు అంటున్నారు.

## బోడులో మెగా వైద్యశిబిరం

**టేకులపల్లి,ప్రభాతవార్త:**

మండలంలోని బోడు గ్రామంలో ఐటిడీఏ సహకారంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధ్వర్యంలో మెగా వైద్యశిభిరంను మంగళవారం నిర్వహించారు. ఈ మెఘా వైద్యశిభిరంను ఎంపీపీ భూక్య రాథ, స్థానిక సర్పంచ్ ఇర్ప లక్ష్మినారాయణలు రిబ్బన కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ వైద్యశిభిరం నిర్వహించడం అభినందనీయం అని ఇలాంటి వైద్య శిభిరాలు గిరిజన ప్రాంతాలలో అనేకం నిర్వహించాలని కోరారు. ఆనంతరం ఎస్సై రంజీత్ మాట్లాడారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఆరోగ్యమే మహాభార్యం అని ప్రతి ఒక్కరూ వ్యాధులపై అవగాహన పెంచుకొని వ్యాధుల భారీన పడకుండా ఆసుప్రతి మెట్లు ఎక్కే పరిస్థితి తెచ్చుకోవదనదని అన్నారు. ఈ శిభిరంలో 45మంది గర్భిణి స్త్రీలకు పరీక్షలు చేసి స్కానింగ్ చేయడం జరిగిందని, 24మంది చిన్నపిల్లలకు, 167మంది ఇతరులకు మొత్తం 238మందికి వైద్యశిభిరంలో చికిత్స



అందించడం జరిగిందని సులానగర్ వైద్యాధికారి విరుగు దినేష్ తెలిపారు. వైద్య శిభిరంలో వైద్య సేవలు అందించిన వారిలో డాక్టర్ ఎస్ సోమరాజు, ఈ. వెంకన్న, డాక్టర్ ఎం. నరేష్, డాక్టర్ బి. కోటేశ్వరావు, డాక్టర్ ఎస్ సోమరాజుదోర, డాక్టర్ ఆర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ బి. మురళీధర్, డాక్టర్ కందుల దినేష్, కమ్యూనిటి హెల్త్ ఆఫిసర్ సీతమ్మ, డిప్యూటి పారామెడికల్ ఆఫీసర్ పాయం శ్రీను, హెచ్ఈవో దుర్గారావు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రోవైడర్స్ భార్గవి విజయ, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, స్థానిక పాఠశాల హెచ్ఎం జగన్, ల్యాబ్ టెక్నిషియన్ సాజిదా బేగం, సుజాత, ఫాతిమ బేగం, అంతన్‌వాడీ టీచర్స్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు అండగా సీఎం కేసీఆర్

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

పేదింటి ఆడపడుచులకు అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచారని ఇల్లందు శాసనసభ్యులు బానోత్ హరిప్రియనాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని తహాశీల్దార్ కార్యాలయంలో 56 లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఆడ పిల్లలకు పెళ్లిళు చేయాలంటే తల్లిదండ్రులు నానా ఇబ్బందులు పడేవారని తెలిపారు. ఆడ



బిడ్డల కష్టాలను చూసిన సీఎం కేసీఆర్ వారి కష్టాలను దూరం చేసేందుకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. దీంతో ఆడ పిల్లల తల్లిదండ్రుల కష్టాలు తీరాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్య రాథ, తహాశీల్దార్ వీరభద్రం, ఎంపీడీవో వీరబాబు, బీఆర్ఎస్ మండల అద్యక్షులు వరప్రసాద్, ఎంపీటీసీ చింత శాంత కుమారి, సర్పంచులు మాలోత్ రాజేందర్, మాలోత్ సురేందర్, బానోత్ విజయ, నాయకులు కంభంపాటి చంద్రశేఖర్, బానోత్ రామనాయక్, బానోత్ కిషన్, చీమల సత్యనారాయణ, భూక్య రవి, మాలోత్ పూల్‌సింగ్, బానోత్ నాగేందర్, కృష్ణ, భూక్య సైదులునాయక్, తహాశీల్దార్ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నియంతల వ్యవహరిస్తున్న కెసిఆర్

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

తెలంగాణ ఐకెపి వివోఏల రాష్ట్ర స్థాయి నిరవధిక సమ్మెలో భాగంగా 30వ రోజున దీర్ఘకాలికంగా పెండింగ్‌లోఉన్న వివోఏల సమస్యలు పరిష్కారం చేయకుండా నియంతలా వ్యవహరిసునతన్న తెలంగాణ ప్రభుత్వం తన మొండివైఖరి మార్చుకుని మొద్దు నిద్ర వీడాలని సీఐటియు జిల్లా నాయకులు అబ్దుల్ నభీ మంగళవారం డిమాండ్ చేశారు. ఎండలను సైతం లెక్కచేయకఉండా ఆనారోగనయం పాలవుతున్న పట్టించుకోకఉండా సమ్మెలో పాల్గొనే వివోఏలకు న్యాయం చేయాలన్నారు. మండల కమిటీ ఆధ్వరనయంలో టేకులపల్లి మండల సమాఖ్య, స్త్రీ శక్తి భవనం ముందు నిరసన ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో చంద్రకళ, శిరోమణి, మల్లేశ్వరి, నివేదిత కుమారి, నిరోష, లలితకుమారి, శిరీష, స్వప్న, పావని తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందులో సీఎం కప్ క్రీడలు ప్రారంభం



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

గ్రామీణ యువత క్రీడల ప్రతిభను వెలికి తీసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తుందని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు.



ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని జేకే కాలనీ సింగరేణి పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం క్రీడా పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతీ యువకులు తమ క్రీడా ప్రతిభను కనపరిచి జిల్లా, రాష్ట్ర స్థాయికి వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఎంపీపీ చీమల నాగరత్నం, వార్డు కౌన్సిలర్ చీమల సుజాత, తహసిల్దార్ కృష్ణవేణి, కమీషనర్ అంకుషావలి, ఇతర అధికారులు, క్రీడల నిర్వహకులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక ఉత్తర్వులు అందించిన జీఎం



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

సింగరేణి ఇల్లెందు ఏరియా నుంచి కారుణ్య నియామకాల్లో భాగంగా మెడికల్ అన్ఫిట్, డెత్ కార్మికుల వారసులు ఇద్దరికి మంగళవారం జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం ఎం.షాలేమురాజు ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ సింగరేణిలో ఉద్యోగం రావడం అదృష్టంగా భావించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని, భూగర్భ గనుల్లో పనిచేస్తే నైపుణ్యత పెరుగుతుందని, పని ప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు. సంబంధిత అధికారులు తెలిపిన రక్షణ సూత్రాలు నిత్యం పాటిస్తూ సంస్థ పురోగ అభివృద్ధికి తొడ్పడాలనాన్నరు. ఉద్యోగంలో చేరిన యువత ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పనిలో నైపుణ్యాన్ని మెరుగుపరచుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. సింగరేణిలో ఉద్యోగాలు వారసత్వంగా అందించిన తల్లిదండ్రులను, కుటుంబాన్ని పోషించాలని తెలిపారు. రామగుండం-1 ఏరియా భూగర్భగనిలో పనిచేసేందుకు నియామక ఉత్తర్వులు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు పంజాల శ్రీనివాసు, ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ అధికారి సాయిస్వరూప్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, ఎన్.రాకేష్ పాల్గొన్నారు.

## పైప్‌లైన్ పనులు ప్రారంభం



**కురవి, మే16, ప్రభాతవార్త**

మండలంలోని ఎలుకచెట్టుతండాలో పైప్‌లైన్ నిర్మాణ పనులను ప్రారంభించినట్లు కురవి సొసైటి చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు గుగులోతు రవినాయక్ తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సహకారంతో ఎంపిపి నిధుల నుండి పైప్‌లైన్ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి తండాకు తాగునీరు, రోడ్డుసౌకర్యం కల్పించిన ఘనత రెడ్యానాయక్‌కే దక్కుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేస్తున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు మాలోతు రమేష్, వార్డుమెంబర్లు గుగులోతు వీరన్న, కొల మల్లేష్, నాయకులు హేమంత్, మల్సూర్, శ్రీను, అనిల్, నరేష్, కిషన్, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాలిసెట్ పరీక్ష

**మహబూబాబాద్, మే16, ప్రభాతవార్త**

జిల్లాకేంద్రంలో నేడు నిర్వహించనున్న పాలిసెట్ ప్రవేశపరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పాలిసెట్ జిల్లా కోఆర్డినేటర్ డి.శోబారాణి మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో మూడు సంవత్సరాల ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులతోపాటు వ్యవసాయ, వెటర్నరి కోర్సులకు నిర్వహిస్తున్న పాలీసెట్ ప్రవేశ పరీక్షకు ప్రభుత్వ నిబందనలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లావ్యాప్తంగా 2064మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకానుండగా 8పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1.30గంటల వరకు పరీక్ష జరుగనుందని విద్యార్థులు సకాలంలో హాజరై పరీక్షలు రాయాలని సూచించారు.

## జూన్ 5నుండి రేషన్ డీలర్ల సమ్మె

**మహబూబాబాద్, మే16, ప్రభాతవార్త**



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్‌డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జూన్ 5నుండి సమ్మెబాట పట్టనున్నట్లు తెలంగాణ రాష్ట్ర రేషన్‌డీలర్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు కుంభం యాదగిరిగౌడ్ తెలిపారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. డీలర్‌లకు కనీస వేతనాన్ని నిర్ణయించాలన్నారు. సరుకుల దిగుమతి హామాలి చార్జి ప్రభుత్వమే భరించాలన్నారు. 10లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. కారుణ నియామకాలలో వయోపరిమితిని ఎలాంటి షరతులు లేకుండా కుటుంబంలో ఒకరిని డీలర్‌గా నియమించాలన్నారు. డీలర్‌లు మరణిస్తే దాన సంస్కారాలకు రూ.25వేలు సాయంగా అందించాలన్నారు. డీలర్‌లు ముందుగా తంబు వేస్తే రెండు రోజుల తర్వాత బియ్యాం పంపుతామంటున్నారని దానిని నియంత్రించాలన్నారు. దీర్ఘకాలికంగా ఉన్న తమ సమస్యలను జూన్4లోగా పరిష్కరించాలని లేని పక్షంలో జిల్లాలోని 553రేషన్ డీలర్‌లు రేషన్ దుకాణాలను బంద్‌చేసిఆందోళనలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి బిర్రు వెంకటనారాయణ, కోశాధికారి ముంజాల యాకయ్యగౌడ్, మండల అధ్యక్షుడు రాంచందర్‌రావు, డివిజన్ అధ్యక్షుడు గొర్రె వెంకన్న, డివిజన్ అధ్యక్షుడు కాంతాల సోమిరెడ్డి పాల్గొన్నారు.

## విఓఏల సమస్యలను పరిష్కరించాలి

**గార్ల, మే16 ప్రభాతవార్త:**

ఐకెపి విఓఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని భూక్య నాగేశ్వరరావు, గుండా వెంకటరెడ్డి, తోడేటి శ్రీను,లు డిమాండ్ చేశారు. నెహ్రూసెంటర్‌లో విఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె మండళవారం 30వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు ఏఒక్కటి అమలు చేయడం లేదని విమర్శించారు. ఐకెపి ఉద్యోగుల వేతనాలను 26వేలకు పెంచాలని, న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యేకు ఘన సన్మానం

**మఠంపల్లి మే 16 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి నూతన పాలక మండలిగా ఎంపికైన పాలక మండలి సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆయను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. పవిత్రక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అభివృద్ధిలో వారిని భాగస్వాములుగా చేసి నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ



**దమ్మపేట, మే 16 ప్రభాతవార్త:**

జాతీయ డెంగ్యూ దినోత్సవం పురష్కరించుకొని దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రజలకు డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పించే విధంగా ర్యాలీ నిర్వహించి మాట్లాడుతూ డెంగ్యూ ప్రాణాంతకమైన వ్యాధి కాదని తేలిక పాటి చికిత్స తీసుకుంటే సరిపోతుందని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అల్లిగూడెంలో హాత్‌సేహాత్ జోడో యాత్ర



**అశ్వారావుపేట రూరల్, మే 16 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని అల్లిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో హాత్‌సే హాత్ జోడ అభియాన్ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి రహుల్‌గాంధీ సందేశాన్ని కరపత్రాలను ప్రతీ గడప గడపకు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టే సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాంబాబు, బాబూరావు ధర్మరాజు, గోపాలస్వామి, జ్యోతి, గత, జయకుమార్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఎమ్మెల్యే మెచ్చా సుడిగాలి పర్యటన

### పలు గ్రామాల్లో సిసి రోడ్లు ప్రారంభించిన మెచ్చా





**అశ్వారావుపేట రూరల్, మే 16 ప్రభాతవార్త:**

స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం అశ్వారావుపేట మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ క్రమంలో పలు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ఎండను సైతం లెక్కచేయకుండా మెచ్చా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మండలంలోని దిబ్బగూడెం, అచ్యుతాపురం ఎస్సీ కాలనీ, అచ్యుతాపురం, మద్దికొండ, పెన్నవారిగూడెం, జమ్మిగూడెం, కేసప్పగూడెం, రాజీవ్‌నగర్,



కామయ్యనగర్, వినాయకపురం కాలనీ, వినాయకపురం, ఆసుపాక కాలనీ, ఉసిర్లిగూడెం, తిరుమలకుంట, పాతరెడ్డిగూడెం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈక్రమంలో ఆసుపాకలో 30 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే మెచ్చా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.




## డెంగ్యూ నివారణపై అవగాహనా ర్యాలీ



**అన్నపురెడ్డిపల్లి, మే 16, ప్రభాతవార్త**

జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణా కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని యర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి ప్రియాంక ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా చూసుకోవాలని, మన పరిసరాలలో,ఇంటి లోపల నిల్వ ఉండే నీటిలో ఎడిస్ ఈజిప్టై అనే దోమ వల్ల డెంగ్యూ వ్యాధి వస్తుందని, ఇది పగటి పూటమాత్రమే కుడుతుందని, ఈ వ్యాధి ప్రాణాంతకమైనది కాకపోయినప్పటికీ దీనికి చికిత్స లేదని, వ్యాక్సిన్‌కూడా లేదని, నివారణ ఒక్కటే మార్గమన్నారు. తీవ్రమైన జ్వరం, తల నొప్పి, కంటి లోపలిభాగం నొప్పి,కండరాల నొప్పులు, విరోచనాలు, చర్మంపై దద్దుర్లు వంటి లక్షణాలు ఉంటే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రన్నిసందర్శించి వైద్యుల సలహా మేరకు చికిత్స తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి తన్మయి,వైద్య సిబ్బంది వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, పూలమ్మ, కృష్ణయ్య, ఆశాలు పాల్గొన్నారు.

## సిఎం కప్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చా

### విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి:ఎమ్మెల్యే



**దమ్మపేట, మే 16 ప్రభాతవార్త:**

మండల కేంద్రం దమ్మపేటలో గల ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సిఎం కెసిఆర్ కప్ పోటీలను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. క్రీడలు యువతకు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు.



ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, రావు జోగేశ్వరావు, తహశీల్దార్, ఎంపిడిఓ, బిఆర్ఎస్ నాయకలు దొడ్డాకుల రాజేశ్వరావు, దారా యుగంధర్, ఉయ్యాల చిన్నవెంకటేశ్వరావు, మడివి దుర్గ, చంటి, యార్లగడ్డ బాబు, ప్రసాద్, చిట్టిబాబు, అబ్దుల్‌జిన్నా తదితరులు పాల్గొన్నారు.

## సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రలో పాల్గొన్న జడ్పీటీసీ ప్రవీణ్ నాయక్



**కామేపల్లి, మే 16 (ప్రభాతవార్త):**
సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క నిర్వహిస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో కామేపల్లి మండల జడ్పీటీసీ సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోత్ వెంకటప్రవీణ్కుమార్నాయక్ మంగళవారం పాల్గొన్నారు.61వ,రోజు షాద్నగర్లో నిర్వహిస్తున్న భట్టి పాదయాత్రలో ఏపీ పీసీసీ అధ్యక్షులు శైలజనాథ్తో కలిసి పాల్గొన్నారు.ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 800కిలోమీటర్ల మైలురాయి ని దాటడం అభినందనీయన్నారు.ఈ సందర్భంగా పాదయాత్ర రథసారధి భట్టికి శాలువ కప్పి సత్కరించారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు.ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని జడ్పీటీసీ ప్రవీణ్నాయక్ ఆరోపించారు. ప్రాజెక్టుల నిర్మాణం కాంగ్రెస్ పార్టీ హాయాంలోనే జరిగాయని గుర్తు చేశారు.

## డెంగ్యూ వ్యాధిని నివారిద్దాం




**కామేపల్లి, మే 16 (ప్రభాతవార్త):**
చేయి చేయి కలుపుదాం...డెంగ్యూ వ్యాధిని నివారిద్దామని డాక్టర్ నెల్లూరి చందన అన్నారు.మంగళవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం మండల కేంద్రమైన కామేపల్లిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం పిహెచ్సిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలని అన్నారు.నివారణ చర్యలతోనే డెంగ్యూను నియంత్రించ వచ్చునని తెలిపారు.డెంగ్యూ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. జ్వరం, తలనొప్పి లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్లు జి. తనూష, డాక్టర్ సౌజన్య, ఎంఎల్హెచ్పిలు బి.నాగమణి, హెచ్ఈవో బి.దూప్సింగ్,హెచ్ఎస్లు ఎం.రాజు, ఆర్.రమణ,ఏఎన్ఎం ఉషారాణి, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మఠంపల్లి మే 16 (ప్రభాతవార్త)**
రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మంగళవారం మండలంలోని ఎన్సిఎల్ పరిశ్రమ వద్ద చోటు చేసుకుంది. దీనికి సంబంధించి మఠంపల్లి ఎస్ఐ ఇరుగు రవి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన కొండేటి బాలకృష్ణారెడ్డి(35) నాగార్జున సిమెంట్ పరిశ్రమలో ఎలక్ట్రిషియన్గా పని చేస్తూ పరి శ్రమలోనే నివాసం ఉంటున్నాడు. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో వ్యక్తిగత పనుల నిమిత్తం తన సొంత గ్రామమైన చౌటపల్లికి వెళ్ళి వస్తుండగామార్గమధ్యంలో ఎన్సిఎల్ ఫ్యాక్టరీ సమీపంలో వెనుక నుండి గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో రోడ్డు పక్కనే ఉన్న కంపచెట్లలో పడి తలకు బలమైన గాయం కావడంతో హుజుర్నగర్ ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుని భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి ఒక పాప, ఒక బాబు ఉన్నాడు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం




**కామేపల్లి, మే 16 (ప్రభాతవార్త):**
క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహద పడతాయని సింగరేణి రూరల్ సీఐ నూనె వెంకటేశ్వర్లు,ఎస్ఐ అన్నం కిరణ్కుమార్, ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు అన్నారు.కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్ 2023 టోర్నమెంట్లో



మంగళవారం పాల్గొన్నారు.క్రీడాకారులతో కలిసి పోటీల్లో పాలుపంచుకొని వారిని ఉత్సాహపరిచారు.అనంతరం వారు మాట్లాడుతూ... క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు.క్రీడాకారులు క్రీడల పట్ల మరింతగా మక్కువను పెంచుకొని రాణించాలని, నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రతిభను చాటి చెప్పి ప్రగతి పథంలో ముందుకు సాగాలని కోరారు.క్రీడాకారులలో ఉత్సాహాన్ని నింపడం, గ్రామీణ క్రీడలకు జీవం పోయడం కొరకు ఈ పోటీలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పెంద్ర అనిల్కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నకు అవగాహన సదస్సుకు సైంటిస్ట్ను అహ్వానించిన ఏకే పౌండేషన్ చైర్మన్

**హాలియా, (ప్రభాతవార్త. మే 16:**
నకిలీ విత్తనాలపై త్వరలో నిర్వహించే రైతన్నకి అవగాహన సదస్సుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ రైస్ రీసెర్చ్ సెంటర్ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ పి.రఘురామిరెడ్డిని ఏకే పౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్కుమార్ మంగళవారం హైదరాబాద్లో కలిసి అహ్వానించారు. ఈసందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ప్రతి వానాకలం, యాసంగిలో సుమారు 10 లక్షల ఎకరాలలో వరి, పత్తి, ఇతర పంటలు సాగు చేస్తున్నారని కానీ నకిలీ విత్తనాలు కొనుగోలు చేయడం వల్ల చాలా మంది సన్న, చిన్న,కౌలు రైతులు నష్టపోతున్నారన్నారు. ఏకే పౌండేషన్ ఆధ్వర్యంలో నకిలీ విత్తనాలపై చైతన్నలకు త్వరలో నిర్వహించతలపెట్టిన అవగాహన సదస్సుకు హాజరు కావాలని కోరగా రైతులకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చాలా అవసరం ఉందని చెప్పి కార్యక్రమాలు చేపడుతున్నందుకు అనిల్కుమార్ను అభినందించి తప్పకుండా సదస్సుకు హాజరవుతానని తెలియజేసినట్లు పేర్కొన్నారు.

## కృష్ణయ్యకు నివాళులర్పించిన కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్

**హాలియా, (ప్రభాతవార్త. మే 16:**
హాలియా మున్సిపాలిటీకి చెందిన చిట్టిపోలు కర్ణసాగర్ తండ్రి చిట్టిపోలు కృష్ణయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం హాలియా మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి కర్ణసాగర్కు మనోధైర్యాన్ని కల్పించారు. అయన వెంట మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, పిల్లి అంజనేయులు, తక్కెళ్లపల్లి సైదులు తదితరులు ఉన్నారు.




## కలెక్టర్ను కలిసిన కంటి వెలుగు ఆప్తో మెట్రిస్ట్లు



**వైరా, మే16,(ప్రభాతవార్త):**
ఏఆర్(ఆటో రిప్రాక్టోమీటర్) అద్దె, కంటి వెలుగు ఆప్తో మెట్రిస్ట్ల జీతాల విషయమై కలెక్టర్ని కలవడం జరిగింది. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వుంద్రు శ్యామ్బాబు, రేగళ్ళ నరేష్, రాకేష్, రిజ్వాన్, రాజశేఖర్, సంతోష్, నాగరాజు, నజియాబేగం, జయ, రవీందర్ పాల్గొన్నారు.

## క్రీడల ద్వారానే మానసిక ఉల్లాసం



**వైరా, మే16,(ప్రభాతవార్త):**
వైరా మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సిఎం కప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోటీల విజేతలకు వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ విజేతలకు మంగళవారం స్థానిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తూ ఏర్పాటు చేసిన సిఎం కప్ ఆటలు తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక ప్రాధాన్యత చోటు చేసుకుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించుదుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ను ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని, ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని అన్నారు. తాను కూడా క్రీడాకారునిగా గుర్తింపు పొందాలని తన భార్య నాకు కోచ్గా వ్యవహరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పసుపులేటి మోహన్రావు, కట్టా కృష్ణార్జున్రావు, మద్దెల రవి, ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ పాల్గొన్నారు.

## స్టేజిపినపాకలో కంటి వెలుగు

**వైరా, మే16,(ప్రభాతవార్త):**



వైరా మండలం స్టేజి పినపాక గ్రామపంచాయతీలో తెలంగాణ ప్రభుత్వంచే రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైరా జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలందరూ కార్యక్రమంలో పాల్గొంచుకొని కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధేనువకొండ పుల్లంరాజు, ఎంపిటిసి మట్టూరి కృష్ణారావు, వార్డు సభ్యులు పెండెం రమాదేవి, ధేనువకొండ కొండలరాజు, మోదుగు జ్యోతి, తన్నీరు నాగేశ్వరరావు, కంటి వైద్యనిపుణులు, శ్యామ్బాబు, ప్రభుత్వ వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి మే 16 (ప్రభాతవార్త)**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్ర త్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శిం చుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల స్థాయి సీఎం కప్ క్రీడలు ప్రారంభం

**పెనుబల్లి రూరల్, మే 16,ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడలను స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల యందు ఎంపిపి అలేఖ్య, జెడ్పిటీసి చెక్కిలాల మోహన్‌రావు రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని వారికి మనోధైర్యం చెప్పారు. అనంతరం ర్పాటు చేసిన సభలో ఎంపిపి అలేఖ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మంచి పని చేపట్టిందని, మండలంలో క్రీడా కారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఎంపిటిసి చెక్కిలాల మోహన్‌రావు మాట్లాడుతూ మండలంలో 17 నుంచి 36 సంవత్సరాల లోపు క్రీడా కారులందరూ క్రీడల స్ఫూర్తితో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. క్రీడల వల్ల మానసిక ఒత్తిడి తగ్గి ఉత్సాహంగా ఉంటారని,నేను కూడా క్రీడాకారుడినేనని క్రీడల



మీద ఇష్టంతోనే బీ పిఈటి ట్రైనింగ్ కూడా చేయడం జరిగిందని, ప్రజా సేవకై రాజకీయాలకై రాజకీయంలో ఉండటం వల్ల ఉద్యోగానికి వెళ్లలేక పోయాయని అన్నారు. నా స్ఫూర్తితో ఎంతో మంది వ్యాయామ ఉపాధ్యాయులుగా నియమితులైయ్యారని ఇందుకు సంతోషంగా ఉందని అన్నారు. పెనుబల్లి మండలం క్రీడలకు ఎంతో పెద్ద పీఠ వేసిందని, ఎంతో మంది క్రీడాకారులు కబడ్డీ, చెడుగుడు రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించేవారిమని, క్రీడా కారులు ఎ వరైనా ఆర్థిక ఇబ్బందులు ఉంటే ఆయనను సంప్రదించాలని, ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ప్రతి మనిషికి మానసిక ఉల్లాసం కోసం వ్యాయామం, ఏదో ఒక క్రీడలను వయస్సుతో పని లేకుండా ప్రాక్టీస్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం కోసం ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిందని, మండలంలోని అన్ని గ్రామాలలోని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యమంలో మండల పార్టీ అద్యక్షులు కనగాల వెంకట్రావు, లంకాసాగర్ సర్పంచ్ మందరపు అశోక్, ఎంఈఓ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పీఈటి బండి రాము, ఎం. కృష్ణారావు, ఉపాధ్యాయులు రాజు, పెనుబల్లి సర్పంచ్ తావు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




## ఎస్పీ త్రినాథ్‌ను సన్మానించిన చిత్తులూరి

**సత్తుపల్లి, ప్రభాతవార్త:**
చిన్న ఉద్యోగంలో చేరి ఏడు ఎస్పీ హోదాతో ఉన్నత స్థాయి కమాండెంట్ పోస్టుకు ఎదిగిన నరుకుళ్ల త్రినాథ్‌ను సత్తుపల్లి స్వచ్ఛంధ సంస్థల సమన్వయ కర్త, ప్రధానోపాధ్యాయులు చిత్తులూరి ప్రసాద్ సోమవార ఘనంగా సన్మానించి



సత్కరించారు. చిత్తులూరి ప్రసాద్ మాట్లాడుతూ సత్తుపల్లి మండలం, గంగారం ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి వరకు,సత్తుపల్లిలోని జేవీఆర్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన త్రినాథ్ నేడు ఉన్నత స్థాయి పధవి అలంకరించిన సందర్భంగా సత్తుపల్లి స్వచ్ఛంధ సంస్థ తరపున అభినందిస్తూ హైదరాబాదులోని బుద్ధ భవన్ పోలీస్ డైరక్టరేట్ కార్యాలయంలో గురు జ్యోతి వ్యవస్థాపక అద్యక్షులు చిత్తులూరి ప్రసాద్, సృజన సాహితి సామాఖ్య బాధ్యుడు,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బొల్లేపల్లి మధుసుధన్, రాజు ఘనంగా సన్మానించారు. సత్తుపల్లి ప్రాంతంలో ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా తనకు తెలిసిన పరిచయాలతో రాష్ట్ర రాజధానిలో వైద్యం, విద్య, భద్రత తదితర వషయాలలో సహాయ, సహకారాలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న త్రినాథ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం నరుకుళ్ల త్రినాథ్ మాట్లాడుతూ సత్తుపల్లి స్వచ్ఛంధ సంస్థల తరపున హైదరాబాదు వచ్చి తనను అభినందించిన ఆయా సంస్థల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ అవగాహన ర్యాలీ



**పెనుబల్లి, మే 16, ప్రభాతవార్త**
జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా పిహెచ్‌సి లంకాసాగర్ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలి నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కీటక జనిత వ్యాధులు ప్రబలటానికి ముఖ్య కారణం అపరిశుభ్రత, పరిసరాలు ఉండటం వలన ఇంటి పరిసరాలలో, వీధులలో, మురుగు కాలువలను, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా ప్రతి ఒక్కరు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది పిహెచ్‌ఎన్. ప్రమీలారాణి, హెచ్‌ఎస్. ప్రకాశ్‌రావు, పొట్టెమ్మ, నిర్మల కుమారి, యూడిసి కృష్ణ, వాసు, ఫార్మసిస్ట్ కృష్ణవేణి, ఆరోగ్య కార్యకర్తలు మంగతాయమ్మ, వరలక్ష్మి, ఉదయకుమారి, నాగేశ్వరి, శాంత, శాంతమ్మ, కుమారి, రమాదేవి, నాగమణి, నాగశేషమ్మ, కృష్ణకుమారి, కల్పన, రాణి, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలి



**కల్లూరు, మే 16, ప్రభాతవార్త**
ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గా ప్రసాద్ కోరారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్కా శేఖర్‌గౌడ్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, మాజీ శాసన మండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావులతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట అమ్ముకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారని, ప్రభుత్వం వారికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేరట్లు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఇంఛార్జిలు ముదిరెడ్డి మధుసూధన్‌రెడ్డి, భూక్యా చంద్రకళ, మొక్కా శేఖర్ గౌడ్, డానియల్, జావిద్, శీలం బ్రహ్మారెడ్డి రావూరు పుల్లారావు, దిద్దుకూరు వెంకటేశ్వర్లు, గోవిందరావు, మలీదు వెంకటేశ్వర్లు, మద్ది వీరారెడ్డి, బాణి లక్ష్మణ్, బోడా తావురియా, చంద్రగిరి, నగేష్, వెంకట నారాయణ, సయ్యద్ హుస్సేన్, ధరావత్ వాలి, భూక్య బాలాజి, బచ్చులకూర నాగరాజు, గజ్జెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ధర్మేంద్ర కృష్ణకు ఆర్థిక సహాయం



**కల్లూరు, మే 16, ప్రభాతవార్త**
పేరువంచ గ్రామానికి చెందిన యామా ధర్మేంద్ర కృష్ణ గత కొంత కాలం క్రితం అనారోగ్యానికి గురికాగా ఆరు నెలల వ్యవధిలోనే ద్విచక్ర వాహనంతో రోడ్డు ప్రమాదంతో తీవ్రంగా గాయపడటంతో తాను చేస్తున్న లారీ డ్రైవర్ వృత్తి కష్టంగా మారింది. అతనికి డెంగ్యూ ఫీవర్ రావడంతో మంచాన పడి ప్లేట్‌లెట్స్ తగ్గిపోయిన సందర్భంలో లో హార్ట్ స్ట్రోక్ కూడా వచ్చింది. దాంతో స్టంట్లు వేయించుకున్న కొద్ది రోజుల్లోనే ద్విచక్ర వాహనంతో రోడ్డు ప్రమాదానికి గురై మళ్ళీ వైద్యశాల పాలుకావడం, నివాస గృహం కూడా తాకట్టు పెట్టడం జరిగింది. ప్రస్తుతం నెలవారీ మందులు సుమారు రూ. 5 వేల వరకు వాడవల్సి ఉండగా వాటిని కొనడానికి ఆర్థిక వెసులుబాటు లేక ఇబ్బందులు పడుతున్న సందర్భంలో మిత్రులకు ఈ విషయం తెలియగా ఇంటర్ మిత్రులు తక్షణ సహాయంగా రూ. 52 వేలు, టెన్త్ మిత్రులు రూ. 11 వేలు మంగళవారం ఉదయం మిత్రుని నివాస గృహానికి వెళ్ళి సహాయాన్ని నగదు రూపంలో అందించారు. ఇంటర్ మిత్రులు బానోత్‌జగన్, సబ్ రిజిస్ట్రార్ మైలవరం రూ. 10 వేలు అందజేయగా, మరొక మిత్రులు సిఐ టాస్క్‌ఫోర్స వరంగల్ కొమ్మూరి శ్రీనివాసరావు రూ. 5 వేలు, అంకిరెడ్డి పద్మ, వెల్ది లక్ష్మి, బొల్లపు వెంకటరామిరెడ్డి, పలగాని భవాని, పెరుమాళ్ళ రామారావు, కొప్పారావు బలరాం, వీరభద్రం, గొర్రెపాటి పద్మ, శ్రీకాంత్, దాసు, రామ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు ఆర్థిక సహాయన్ని అందజేసి కుటుంబానికి అండగా ఉం టామని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు.

## జేవీఆర్ కళాశాలలో డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం

**సత్తుపల్లి, మే 16, ప్రభాతవార్త:**
సత్తుపల్లి పట్టణంలోని జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023 -24 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రథమ సంవత్సరం ప్రవేశాల కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ దోస్త్ ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ పానెం రామచంద్రరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ ) మొదటి విడత రిజిస్ట్రేషన్ మే 16 నుంచి జూన్ 10వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. వెబ్ ఆప్షన్లు ఎంచుకోవడానికి గడువు మే 25 నుంచి జూన్ 11 వరకు ఉంటుందని తెలిపారు. సీట్లు కేటాయింపు జూన్ 16 నుంచి 25వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాల్సి ఉంటుందని తెలియజేశారు. జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక న్యాక్ ఏ గ్రేడ్, అనుభవజ్ఞులైన లెక్చరర్లు, ఆధునికక లాబరేటరీలు కలిగిన జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలు తమ మొదటి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని కోరారు. బీఎస్సీ లైఫ్ సైన్స్, బీఎస్‌సీ ఫిజికల్ సైన్స్, బికమ్ కంప్యూటర్ అప్లికేషన్స్ , బీఏ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు తమ వ్యక్తిగత సమాచారం,ఓపీటీలను అపరిచిత వ్యక్తులతో పంచుకోవద్దని ప్రిన్సిపల్ రామచంద్రరావు తెలిపారు.

## జేవీఆర్ ఓసీనందు సంబరాలు



**సత్తుపల్లి, ప్రభాతవార్త:**
కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని జేవీఆర్ ఓసీ నందు ఐఎన్‌టియుసీ నాయకులు సోమవారం సంబరాలు చేసుకొని మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకులు అల్బర్ట్ రామారావు, రావి నాగేశ్వరరావు, ఐఎన్‌టియుసి సెంట్రల్ సెక్రటరీ మరియు కోటూరి మానవతారాయ్, క్యాంపు కార్యాలయ ప్రతినిధులు ఐ. కృష్ణ, మాజీ ఎంపిటిసి ఫసల్ బాబా, మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఖమ్మంపాటి కాంతారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోరబోయిన ప్రసాద్, ఐఎన్‌టియుసీ నాయకులు బాజి, ఫసల్ ఏడుకొండలు, జేఏసీ నాయకలు మహదేవ, ఉమా మహేశ్వరచారి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెల్లంపల్లి ఏడుకొండలు, ఇనపనూరి పోర్టర్ ప్రకాష్, షేక్. అక్బర్ పాల్గొన్నారు.

## గ్రూప్‌లు లేకుండా పని చేస్తా

**పెనుబల్లి రూరల్, మే 16,ప్రభాతవార్త:**
స్థానిక కాంగ్రెస్ నాయకులు పొట్లపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన మంగ్టళవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో నియోజకవర్గానికి నూతనంగా నియమితులైన వడ్లమూడి సురేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎటువంటి గ్రూప్‌లు లేకుండా పని చేస్తానని అన్నారు. అందరినీ



సమన్వయ పరిచి ఏకతాటిపైకి వచ్చేలా చేస్తానని కాంగ్రెస్ పూర్వ వైభవం తీసుకొస్తానని, గ్రామస్థాయి బూత్‌లలో పార్టీని బలోపేతం చేస్తానని, అదిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలని అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుతో తెలంగాణలో కాంగ్రెస్ నూతన ఉత్సాహం నిండిందని రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ ఘన విజయంసాధిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయుకలు బొర్ర శ్రీనివాసరావు, చెలమాల రాజ కుమార్, కాటిని చెన్నకేశవ, గాదె చెన్నారావు, పుచ్చకాల రవి, మామిడి సత్యనారాయణ, నీలాల గోపి, బెజవాడ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం కప్ గ్రామీణ క్రీడోత్సవాలు



*ముదిగొండ, మే 16, ప్రభాతవార్త :*

ముదిగొండలో అట్టహాసంగా ప్రారంభమైన మండల స్థాయి సీఎం కప్ గ్రామీణ క్రీడోత్సవాలు 2వ రోజు ఉదయం 8గంటలకే 100మీటర్లు, 400మీటర్ల పరుగు పందాలతో ప్రారంభమయ్యాయి. 100 మీటర్లు, 400ల మీటర్లు పరుగు పందాలను గ్రామ సర్పంచ్ మందరపు లక్ష్మీ మంగళవారం ప్రారంభించారు. అనంతరం మహిళలు కోకోను ఎంపీపీ సామినేని హరిప్రసాద్ ప్రారంభించారు. 2వ రోజు కబడ్డీ ఆటలు (లీగ్) దశలో మేడేపల్లి ముదిగొండ లో జరగగా ముదిగొండలో గెలుపొందింది. వాలీబాల్ ఆటలో మొత్తం 12టీమ్‌లు పాల్గొనగా నేడు లీగ్ దశలో నడిచాయి. ఫైనల్ మ్యాచ్ ఈ నెల 18న జరుగుతుందని గంధసిరి వెంకటాపురం తెలిపారు. కబడ్డీ లీగ్ మ్యాచ్‌లలో సాయంత్రం ముదిగొండ, వల్లబి మ్యాచ్‌ను స్థానిక ఎస్సై జి నరేష్ ప్రారంభించారు. ఈ నెల 17 ఉదయం ఫైనల్ మ్యాచ్‌ల అనంతరం బహుమతి ప్రధాన వేడుక ఈ నెల 17న ఉదయం 11:30నిమిషాలకు ప్రారంభమగునని తెలిపారు.

## ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగడమే ఐకెపి లక్ష్యం

*ట్రైనీ కలెక్టర్ రాధిక గుప్తా*



*తిరుమలాయపాలెం, మే 16, ప్రభాతవార్త :*

ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగేందుకు ఐకెపి ద్వారా రూరల్ అవుట్ లెట్స్ పీఎం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ట్రైని కలెక్టర్ రాధిక గుప్తా మంగళవారం పరిశీలించారు. పలు గ్రామాల్లో సెర్ప్ డీఆర్డీఏ ప్రాజెక్టు ద్వారా మహిళలకి బ్యాంక్ ద్వారా శ్రీనిధి ద్వారా సీఐఎఫ్ రుణాలు ఇస్తూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తూ గ్రామీణ ప్రాంతంలో చిరు వ్యాపారులని ప్రోత్సహిస్తుందన్నారు. మంగళవారం మండలంలోని వివిధ యూనిట్‌లని ట్రైనింగ్ కలెక్టర్ రాధజక గుప్తా సందర్శించి వారితో స్వయంగా మాట్లాడారు. పీఎం ఎఫ్ఎంఇ స్కీమ్ ద్వారా జూపేడలో గానుగ మిల్లు , పిండి, కారం మిల్లులని స్వయంగా తిలకించి వారి వ్యాపారం గురించి అడిగి తెలుసుకున్నారు. దమ్మాయిగూడెంలో మినీ సూపర్ మార్కెట్‌ను పరిశీలించారు. పిండిప్రోలులో చెప్పుల షాప్‌ని సందర్శించి యూనిట్స్ బాగా ఉన్నాయని ప్రతి మహిళా వ్యాపారం చేసి స్వశక్తితో ఎదగాలని అన్నారు. ట్రైనింగ్ కలెక్టర్ వెంట పీడీ డీఆర్డీఏ విద్యాచందన, ఎపీడీ జయశ్రీ, డీపీఎం శ్రీనివాస్, ఎంపీడీవో జైరాం, ఏపీయం అలివేలు మంగ, సిసీ బండ్ల నాగేశ్వరరావు, అనిత, సావిత్రి, రవి, జైపాల్, వీవోఏలు, గ్రామ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రామాల్లో శానిటేషన్ డ్రైవ్

*కామేపల్లి, మే 16 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల వ్యాప్తంగా బుధవారం నుండి 23వ,తేదీ వరకు అన్ని గ్రామ పంచాయితీలలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు మండల పంచాయితీ అధికారి గొడుగు వెంకటసత్యనారాయణ మంగళవారం తెలిపారు.ప్రభుత్వం,జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా ఈ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామాల్లో రోడ్లు, శుభ్రపరచాలని,గుంతలలో నీరు నిల్వ ఉండకుండా పూడ్చాలని, డ్రైనేజీలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు,ప్రభుత్వ కార్యాలయాల స్థలాలు, బస్ స్టాప్‌లు శుభ్రంగా ఉంచాలని ఆయన కోరారు.శానిటేషన్ డ్రైవ్ ను విజయవంతంగా నిర్వహించాలని సర్పంచ్‌లు,కార్యదర్శులు,పంచాయతీ సిబ్బంది,అంగన్‌వాడీలు,ఆశా కార్యకర్తలు,వైద్యసిబ్బందిని ఆయన కోరారు.ఈ మేరకు ప్రచారం కూడా నిర్వహించడం జరిగిందని అన్నారు.

## ప్రజల సమస్యలపై సిపిఎం క్షేత్రస్థాయిలో పరిశీలన



*తిరుమలాయపాలెం, మే 16, ప్రభాతవార్త :*

నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్నారు. పిండిప్రోలు గ్రామంలో మంగళవారం ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను ఆధ్వర్యంలో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎంతో మంది ప్రజలు ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆ సమస్యలు పరిష్కరించేందుకు సీపీఎం తరుపున పోరాడుతామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం పార్టీ బీఆర్ఎస్ పార్టీ పొత్తుతో పోటీ చేస్తుందని అన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం పతనం మొదలైందని, దీనికి నిదర్శనం ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికలు అని దేశంలో బీజేపీ పార్టీని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు మట్టి కరిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుళ్ళూరి నాగేశ్వరరావు, నాగటి సురేష్, పప్పుల ప్రసాద్, సీపీఎం పార్టీ గ్రామ సెక్రటరీ పప్పుల ఉపేందర్, పిట్ల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



*ముదిగొండ, మే 16, ప్రభాతవార్త :*

ముదిగొండ మండలం చిరుముర్రి గ్రామంలో మండల పరిషత్ నిధుల నుండి రూ. 10లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు మంగళవారం మండల ఎంపీపీ సామినేని హరిప్రసాద్, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీ కోల్లేటి అరుణ, సర్పంచ్ కానుక సుజాత కలిసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఎంపీపీ సామినేని మాట్లాడుతూ.... ప్రభుత్వం అందించే నిధుల సహకారంతో గ్రామీణ రహదారుల నిర్మాణానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇటీవల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూడా సీసీ రోడ్డు నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు కన్వీనర్ పోట్ల వెంకటప్రసాద్, కోలేటి ఉపేందర్‌రావు, ఉప సర్పంచ్ ఇనుకొండ రమేష్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకుపల్లి బిక్షం, ఆత్మ కమిటీ డైరెక్టర్ మండపూడి భవాని, చావా మాదవ్‌రావు, తిరుమల శెట్టి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన ఏకై పౌండేషన్ చైర్మన్

*తిరుమలగిరి సాగర్, మే 16, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ తొలి చైర్మన్, సీనియర్ జర్నలిస్టు, బీసీ బిడ్డ పల్లె రవికుమార్‌గౌడ్‌ను ఏకే పౌండేషన్ చైర్మన్, బీసీఅర్ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన అనిల్‌కుమార్ మంగళవారం హైదరాబాద్‌లోని తన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అయనను శాలువతో సన్మానించి, డాక్టర్ జయశంకర్ సార్ ఒడవని ముచ్చట పుస్తకాన్ని బహుకరించారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

*హాలియా, ప్రభాతవార్త. మే 16:*

ప్రతి ఒక్కరూ పేపర్ బ్యాగ్స్, జ్యూట్ బ్యాగ్స్ వాడాలని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. మంగళవారం హాలియాలోని అంగన్‌వాడీ 1 కేంద్రంలో పర్యావరణపై తల్లులకు సమావేశం ఏర్పాటు చేసి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వల్ల చెరువుల, నదులు కలుషితమవు తున్నాయని కలుషితమైన నీరు, ప్లాస్టిక్ కవర్స్ వాడకం వల్ల క్యాన్సర్ ఫ్లూ అనేక రకాలైన వైరస్‌ల బారిన పడడం జరుగుతుందన్నారు. రోజు రోజుకు నీటి నిలువలు భూగర్భ జలాలు తగ్గిపోతూన్నయని ప్రతి ఒక్కరూ వర్షపు వాటర్ కొరకు హార్వేస్టర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు.




## క్రీడలు దేహధారుడ్యాన్ని పెంపొందిస్తాయి

*నేలకొండపల్లి, మే 16 ప్రభాతవార్త:*



క్రీడలు యువకులలో దేహధారు డ్యాన్ని పెంపొదిస్తాయని నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి వెల్లడించారు. క్రీడల వలన క్రీడాకారులలో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఆయన చెప్పారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్తంగా సిఎం కప్-2023 క్రీడాపోటీల నిర్వహణలో భాగంగా రెండవరోజైన మంగళవారం నేలకొండపలి ల్ల లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణం నందు మండల స్థాయిలో ఏర్పాటు చేసిన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. ఈ

కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, ఎంపివో శివ, స్థానిక ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, మండల పరిషత్ సూపరిండెంట్ బండి భాస్కరరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవేందర్, పిఇటిలు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## విజయవంతంగా డెంగ్యూ దినోత్సవం ర్యాలీ

*నేలకొండపల్లి, మే 16 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి వైద్య సిబ్బంది మంగళవారం నేలకొండపల్లి నందు జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీని విజయ వంతంగా నిర్వహించారు. పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాం సీజన్ నందు డెంగ్యూ, మలేరియా, ఇతర సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రజలు జాగ్రత్త వహించాలని చెప్పారు. పిహెచ్‌సి నందు అన్ని రకాల రక్త పరీక్షలు ఉన్నాయని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిహెచ్‌సి పిహెచ్‌ఎన్ చావా దుర్గ, హెల్త్ సూపర్‌వైజర్ కొండలరావు, ఏఎన్‌ఎంలు



యశోధ, జెల్లం జ్యోతి, ఆశవర్కర్‌లు పాల్గొన్నారు.

## రైల్వేలైన్‌ను రైతులు వ్యతిరేకించండి

*నేలకొండపల్లి, మే 16 ప్రభాతవార్త:*

డోర్నకల్ టూ మిర్యాలగూడెం రైల్వేలేన్‌ను రైతులు, ప్రజలు వ్యతిరేకించాలని నేలకొండపల్లి ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ పిలుపు నిచ్చారు. రైతులకు తీవ్రంగా నష్టం కల్గించే ఈ ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. మంగళవారం గువ్వలగూడెం గ్రామం నందు గ్రామ సర్పంచ్ వంగూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన రైతుల సమావేశంలో డోర్నకల్ టూ మిర్యాలగూడెం రైల్వేలేన్‌ను వ్యతిరేకిస్తూ రైతులు ఏక గ్రీవంగా తీర్మానం చేసారు. ఈ సందర్భంగా శాఖమూరి రమేష్ మాట్లాడుతూ ఇప్పటికే నేషనల్ హైవే ఏర్పాటు చేస్తుండటం వలన గువ్వలగూడెం గ్రామ రైతులు భూములు కోల్పోయారని ఆయన చెప్పారు. మరొక సారి రైల్వే లైన్ తమ గ్రామం నుంచి పోతే రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని ఆయన చెప్పారు. రైల్వే లైన్ ప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన చెప్పారు. రైల్వే లైన్ ఏర్పాటుకు ప్రజలు అందరూ కల్సి ఐక్యంగా

# మండుతున్న ఎండలు...!

## -అల్లాడుతున్న ప్రజలు
## -అత్యధిక ఉష్ణోగ్రలు నమోదు
## -కర్ఫ్యూను తలపిస్తున్న రహదారులు



**మణుగూరు, ప్రభాతవార్త, మే 16ః**

బానుడి ప్రకోపానికి ప్రజలు అల్లాడుతున్నారు. మంట గాడ్పులు, మండుతున్న ఎండలకు పినపాక నియోజకవర్గం నిప్పుల కుంపటిలా తయారైంది. మండుటెండలు, వడగాల్పులతో జనం అతలాకుతలం అవుతున్నారు. పినపాక నియోజకవర్గంలో మంగళవారం ఉష్ణోగ్రలు సుమారు 47 డిగ్రీల వరకు చేరువ అవడంతో ప్రజలు ఎండవేడిమికి తట్టుకోలేక అల్లాడిపోయారు. ఇళ్లలోంచి నుంచి జనం బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. వృద్దులు, పిల్లలు, మహిళల పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. ఎక్కువ శాతం జనం గ్రామాల్లో, పట్టణాల్లో కూలర్లు, ఏసీల వద్ద కోర్చుని సేద తీరుతున్నారు. ఉదయం 7 గంటల నుండి సూర్య ప్రతాపం విలయతాండవం చేస్తుండటంతో రహదారులన్ని నిర్మాష్యంగా మారి కర్ఫ్యూని తలపిస్తున్నాయి. ఇళ్లలో జనం ఉండలేని పరిస్థితి. ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం జనం కనిపించడం లేదు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఎండవేడిమి అధికంగా ఉండటంతో ప్రజలు బయటకు రావడానికి బయపడుతున్నారు. అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప జనం బయటకు రావడం లేదు. వేసవి తాపాన్ని తీర్చుకునేందుకు ప్రజలు కొబ్బరి బోండాలు, జ్యూస్ స్టాల్స్ ను ఆశ్రయిస్తున్నారు. దీంతో శీతలపానియం వ్యాపారాలు పెరిగాయి. మధ్యాహ్నం వేడి గాలి, ఉక్కపోతకు తట్టుకోలేక ప్రజలు తల్లడిల్లుతున్నారు. రోడ్లపై వెళ్లే ద్విచక్రవాహనదారులు వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు ముఖాలకు, తలపైన టవల్స్ చుట్టుకుని వెళ్తున్నారు. మంట గాలులు రాత్రి వరకు వీస్తూనే ఉన్నాయి. ప్రజలు కూలర్లకు, ఏసీలు, ప్యాన్లకు అతుక్కుపోతున్నారు. ఈ మండు వేసవిలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మరో నాలుగు, ఐదు రోజులు ఎండ తీవ్రత ఇలానే ఉండవచ్చునని పలువురు పేర్కొంటున్నారు.






# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందాలి




**కొత్తగూడెం లీగల్, మే 16 – ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదాబాద్ వారు ప్రవేశపెట్టిన దిశ స్కీంలో భాగంగా వెనుకబడిన జిల్లాల్లో ప్రజలకు విద్య, వైద్యం, తాగునీటి సౌకర్యం, మౌలిక వసతులు తదితర అంశాల పట్ల ప్రజలకు చైతన్యం కలిగించడం కోసం న్యాయ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. న్యాయమూర్తి భానుమతి పాలొనగని మాట్లాడుతూ... ప్రజలకు చట్టాల పట్ల అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని, పేదలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించడం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పురుషోత్తంరావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పట్టుపల్లి నిరంజన్‌రావు, తహసీల్దార్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.













# నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ కొరియర్ అరెస్టు



## - వివరాలు వెల్లడించిన ఎస్పీ వినీత్

**కొత్తగూడెం క్రైం, మే 16 – ప్రభాతవార్త:**

నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ కొరియర్‌ను దుమ్ముగూడెం పోలీసులు అరెస్టు చేసిశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పీ వినిత్ మాట్లాడుతూ... దుమ్ముగూడెం మండలంలోని పైడిగూడెం అటవీ ప్రాంతంలో దుమ్ముగూడెం పోలీసులు, 141 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది కలిసి సంయుక్తంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక అనుమానితున్ని పట్టుకొని విచారించగా అతను నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ బెటాలియన్ కొరియర్‌గా నిర్ధారణ అయిందని అన్నారు. ఒరిస్సా రాష్ట్రం మల్కన్‌గిరి జిల్లా పొడియా గ్రామానికి చెందిన కపిల్ రాయ్ వద్ద నుంచి జెలిటిన్ స్టిక్స్ 10, డిటోనేటర్లు 10, ఎయిర్‌గన్ 1, రంపం మెషిన్ 1, డ్రిల్ మిషన్1, నగదు రూ. 45 వేలు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే అనేక మంది నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ నాయకులు, సభ్యులు తమ పార్టీ ప్రజల్లో ఆదరణ కోల్పోయిందని గ్రహించి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారని, మావోయిస్టు పార్టీ నుంచి బయటికి వచ్చేస్తున్నారని, సమీపంలోని పోలీస్ స్టేషన్లు, జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట లొంగిపోతున్నారని అన్నారు.










